జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 53 | హైదరాబాద్, డిసెంబర్ 12 శనివారం 2020 | 8 పేజీలు | వెల : 5.00


## కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌తో కేసీఆర్ భేటీ



ఢిల్లీ,డిసెంబరు 11: ఢిల్లీ పర్యటనలో సీఎం కేసీఆర్ బిజీబిజీగా గడుపుతున్నారు. కొద్దిసేపటి క్రితం కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌తో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. (మిగతా 3లో..)

# కార్పొరేట్లకు బలవుతాం.. కాపాడండి..

## సుప్రీంకోర్టుకు రైతులు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: కొత్త వ్యవసాయ చట్టాలను సవాలు చేస్తూ భారతీయ కిసాన్ యూనియన్ శుక్రవారం సుప్రీంకోర్టు గడప తొక్కింది. ఈ కొత్త చట్టాల వల్ల రైతులు కార్పొరేట్లకు బలవుతారని రైతులు తమ పిటిషన్‌లో వాదించారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ రెండు వారాలుగా దేశ రాజధానిలో పంజాబ్, హర్యానా రైతులు ఆందోళన నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిపినా.. ఫలితం లేకుండా పోయింది. తాజాగా కేంద్రం పంపిన ప్రతిపాదనలను కూడా రైతులు తిరస్కరించారు. ఈ చట్టాలను నిరసిస్తూ.. డిసెంబర్ 14న దేశవ్యాప్తంగా ఆందోళనలకు రైతు సంఘాలు పిలుపునిచ్చాయి.



# క్రిస్మస్‌కు ముందే ఇండియాలో వ్యాక్సిన్!


### యూకే ఆమోదం తరువాత మన దేశంలో అత్యవసర వినియోగానికి ఆమోదం

### క్రిస్మస్‌కు ముందే అనుమతి లభించే అవకాశం




న్యూఢిల్లీ: దేశీయంగా కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చే విషయంపై భారీ ఆసక్తి నెలకొంది. ఎపుడెపుడా అని ప్రజలంతా ఎదురు చూస్తున్న సమయంలో సీరంకు యూ?కే డ్రగ్ రెగ్యులేటర్ ఆమోదం కీలకంగా మారనుంది. యూకే, బ్రెజిల్ దేశాల్లోని కరోనా వ్యాక్సిన్ ట్రయల్స్, ఆమోదం లాంటి అంశాలను భారత ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటున్న నేపథ్యంలో ఆస్ట్రాజెనెకా-ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్‌ను తయారు చేస్తున్న సీరంకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ఇండియాలో కూడా అత్యవసర వినియోగానికి అనుమతి పొందే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో క్రిస్మస్‌కు ముందే దేశీయంగా కూడా అనుమతి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. తాజా నివేదికల ప్రకారం మెడిసిన్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్ రెగ్యులేటరీ ఏజెన్సీ (ఎంహెచ్‌ఆర్ఎ)ప్రస్తుతం ఆస్ట్రాజెనెకా-ఆక్స్‌ఫర్డ్ కోవిషీల్డ్ వ్యాక్సిన్ ఫలితాలను, సామర్థ్యాన్ని, మోతాదులను అంచనా వేస్తోంది. దీంతో క్రిస్మస్‌కు ముందే ఎంహెచ్‌ఆర్ఎ ఆమోదం వచ్చే అవకాశం ఉందని, ఆ తర్వాత వెంటనే దేశీయంగా కూడా అనుమతి లభించనుందని రెగ్యులేటరీ వర్గాలు వెల్లడించినట్టు సమాచారం. భారతదేశంలో అత్యవసర వినియోగ అధికారానికి సంబంధించిన సీరం అభ్యర్థనను ఆమోదించేందుకు యూ?ఏ రెగ్యులేటరీ ఆమోదం చాలా కీలకమని ఒక అధికారి తెలిపారు. యూకే బ్రెజిల్‌లో జరుగుతున్న ట్రయల్స్ ఆధారంగా ప్రతిపాదన ఉంటుందనీ, అంతేకాకుండా, టీకా ఇంకా ఏ దేశంలోనూ ఆమోదించబడలేదు. ఇది సున్నితమైన విషయమన్నారు. టీకా భద్రత, సమర్థత ,రోగనిరోధక శక్తిపై తమకు ఖచ్చితంగా తెలిస్తేనే, అనుమతి ఇవ్వగలమని అధికారి పేర్కొన్నారు. మరోవైపు కరోనావైరస్ వ్యాక్సిన్లను పరిశీలించే ప్రభుత్వ ప్యానెల్ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ కమిటీ (ఎస్ఇసి) దేశంలో 2, 3 దశల మానవ క్లినికల్ ట్రయల్స్ అప్‌డేటెడ్ సేఫ్టీ డేటాతో పాటు యుకెలో ట్రయల్ ఇ?మ్యూనోజెనిసిటీ డేటాను కూడా సమర్పిం చాలని సీరంను కోరింది. భారతదేశంలో అత్యవసర వినియోగ ప్రామాణీక రణ ఆమోదం పొందాలంటే ఎంహెచ్‌ఆర్ఎ ఆమోదానికి సంబంధించిన వివరాలను సీరం సంస్థ తప్పనిసరిగా అందించాలని ప్యానెల్ స్పష్టం చేసింది.

# బీజేపీలోకి కాంగ్రెస్ కీలక నేత!



హైదరాబాద్, డిసెంబరు 11: తెలంగాణలో బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్‌కు మరింత పదను పెడుతోంది. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ నేతలను బీజేపీ టార్గెట్ చేస్తూ పావులు కదుపుతోంది. బీజేపీ వ్యూహం చూస్తుంటే కాంగ్రెస్ మూలాలు లేకుండా చేయాలనే పట్టుదలతో ఉన్నట్లు ఇటీవల జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అర్థమవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి డా.ఎ.చంద్రశేఖర్ బీజేపీలోకి చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు. చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి పార్టీలోకి డీకే అరుణ ఆహ్వానించారు. చంద్రశేఖర్‌తో అరుణ సంప్రదింపులు దాదాపుగా పూర్తైనట్లు తెలుస్తోంది. ఆయన అతి త్వరలో బీజేపీలో చేర్నతారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రశేఖర్ బీజేపీలో చేరేందుకు ముహూర్తం కూడా సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. బీజేపీ పెద్దల సమక్షంలో వికారాబాద్‌లో భారీ బహిరంగ సభ పెట్టి పార్టీలో చేరుతారని చంద్రశేఖర్ సన్నిహితులు చెబుతున్నారు. వాస్తవానికి గతంలో సీఎం కేసీఆర్‌తో సత్సంబంధాలు కలిగిన చంద్రశేఖర్ ఒక సమయంలో టీఆర్ఎస్‌లో ఒక వెలుగు వెలిగారు. తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి దళితుడుని చేస్తామని వికారాబాద్‌లో కేసీఆర్ ప్రకటించడంతో చంద్రశేఖరే సీఎం అవుతారని భావించారు. ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో చంద్రశేఖర్ మంత్రిగా పనిచేశారు. అయితే తరువాత కాలంలో పార్టీలో జరిగిన అనేక పరిణామాల నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. 2019లో ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. ఇపుడు ఆయన్ని బీజేపీలోకి తీసుకువచ్చేందుకు కమలనాథులు చర్చలు జరిపారు. అలాగే కాంగ్రెస్‌కు చెందిన మరో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ కూడా బీజేపీలో చేరతారనే ప్రచారం సాగుతోంది. గ్రేటర్ ఎన్నికల్లో విజయపరంపర కొనసాగించిన భారతీయ జనతాపార్టీ వైపు ఇతర పార్టీలకు చెందిన అనేకమంది నేతలు ఆకర్షితులవుతున్నారు. వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధమవు తున్న బీజేపీ.. ఆయా పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న నేతలను తమవైపు తిప్పుకునేందుకు పావులు కదుపుతోంది. ముఖ్యంగా కొందరు కాంగ్రెస్ నేతలతోపాటు అధికార టీఆర్ఎస్‌కు చెందిన నేతలతో కూడా చర్చలు మొదలు పెట్టింది.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

### రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన వారెంతటి వారైనా సహించేది లేదు -ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు చిలకమర్రి నరసింహా





హైదరాబాద్, డిసెంబర్ 11, ప్రజాపాలన :స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాలబ్ధాలు దాటినా అణగదొక్కబడిన వర్గాల ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు దక్కడం లేదు. మానవ హక్కులకు దూరంగా, అసమానతలతో పుట్టిన గడ్డపైనే అణచివేతకు గురవుతున్న వర్గ ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలబడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యుడు చిలకమర్రి నరసింహ పిలుపునిచ్చారు. మానవతావాదులు అభ్యుదయవాదులు పీడిత ప్రజల తరపున తమ స్వరం వినిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలపై కుల మత వర్గ ప్రాంత విభేదాలు విడచి అందరూ గొంతు కలపాలని అన్నారు. నేరస్తులైన వారి పట్ల నిర్లిప్తంగా వుండటం కూడా నేరంతో సమానమే అనే విషయం గుర్తెంగాలని ఆయన తెలియజేసారు. చట్టసభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు రాజ్యాంగం పట్ల సరైన అవగాహన కలిగి, వాటి అమలుకు సహకరించాల్సిన అవసరం ఉందని, కానీ కొంత మంది ప్రజా ప్రతినిధులు రాజ్యాంగాన్ని అభాసు పాలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యుడు చిలకమర్రి నరసింహ మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేసేవారు ఎంతటి వారైనా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఇటీవల పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఎస్టీ కులానికి చెందిన విలేకరి సంతోష్ నాయక్ ను

(మిగతా 3లో..)

## రైతుల ర్యాలీ.. ఢిల్లీ దిశగా 700 ట్రాక్టర్లు




హైదరాబాద్, డిసెంబరు 11: కొత్త వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో పంజాబీ రైతులు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే ఇవాళ కిసాన్ మజ్దూర్ సంఘ్ కమిటీ నేతృత్వంలో సుమారు 700 ట్రాక్టర్లు ర్యాలీ తీస్తున్నాయి. అమృత్‌సర్ నుంచి ఢిల్లీలోని కుండ్లీ బోర్డర్ దిశగా ఆ ట్రాక్టర్లు పయనం అయ్యాయి. రైతులతో చర్చలు జరుగుతున్న వేళ.. ఆందోళన చేపట్టడం సరికాదు అని కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. రైతులకు ప్రభుత్వ ప్రతిపాదనలు పంపామని, వాటిని ఆమోదించాలని వారిని కోరామని, ఆ ప్రతిపాదనల గురించి రైతులతో తమతో చర్చించవచ్చు అని కేంద్ర మంత్రి తోమర్ తెలిపారు. మూడు రైతు చట్టాలను రద్దు చేయాలని భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికైత్ తెలిపారు.

## కేసీఆర్‌ను ఎవరూ కాపాడలేరు:బండి సంజయ్

హైదరాబాద్,డిసెంబరు 11:ప్రజలను మభ్యపెట్టేందుకే సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లారని బీజేపీ నేత బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్‌ను ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. మిడ్ మానేరు ముంపు బాధితుల.. సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జనవరి మొదటి వారంలో మిడ్ మానేరు నుంచి గవర్నర్ కార్యాలయానికి పాదయాత్ర చేస్తామని బండి సంజయ్ ప్రకటించారు.






## లోక్ అదాలత్ ద్వారా కోర్టు కేసులను పరిష్కంచుకోండి

### వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎం.నారాయణ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 ( ప్రజాపాలన ) :** లోక్ అదాలత్ ద్వారా కోర్టు కేసులను పరిష్కంచుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎం. నారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ద్వారా సుధీర్ఘకాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసులను కక్షీదారులు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం 12 డిసెంబర్ న నిర్వహించబోయే లోక్ అదాలత్ ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి న్యాయ సేవా సంస్థల అదేశాల మేరకు వికారాబాద్ న్యాయ సేవా సంస్థ పర్యవేక్షణలో వికారాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్ నిర్వహించడుతోందని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీపడదగు క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రిలిటిగేషన్ కేసులు, భూతగాదాలు, వివాహ/కుటుంబ తగాదాలు, రోడ్డు ప్రమాద కేసులు, చెక్ బౌన్స్ కేసులు, చిట్ ఫండ్, రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని హితవు పలికారు.

## కార్యకర్తలకు అందుబాటులో టాస్క్ ఫోర్స్ కమిటీ: కాంగ్రెస్



**మధిర, డిసెంబర్ 11, ప్రజాపాలన :** ఏఐసీసీ జనరల్ సెక్రటరీ చేత నియామకం జరిగిన లిఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం టాస్క్ ఫోర్స్ కమిటీలి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ రానున్న రోజుల్లో పార్టీ లిపటిష్టతలి కోసం సమన్వయంతో పని చేస్తుంది. ఈ సందర్భంగా లిటాస్క్ ఫోర్స్ కమిటీలి సభ్యులు కట్లరంగారావు, శ్రీనివాస్ యాదవ్ మేళం కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయిలో పూర్వ వైభవం తీసుకోవడం కోసం కృషి చేస్తా అని తెలియజేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని పటిష్టత పరచడమే తమ లక్ష్యంగా తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో గ్యార్మి జెండా పండుగ



**మధిర, డిసెంబర్ 11, ప్రజాపాలన :** మధిర ఎంప్లాయిస్ కాలనీ వద్ద గల అబ్దుల్ ఖాదర్ జీలానీ గౌస్ పాక్ జెండా చెట్లు ను గ్యార్మి జెండా పండుగ సందర్భంగా భక్తితో సందర్శించిన, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ , మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షులు ద్వారా బాలరాజు రెండోవ డివిజన్ అధ్యక్షులు ఎస్ కె ఇక్బాల్,, ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షులు, ఎస్ కే బాజీ ఐ ఎన్ టి సి మండల అధ్యక్షులు, కె చంటి, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు, బిట్రా ఉద్దండయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, ఆవుల కిరణ్, జింకల కోటేశ్వరరావు, మైలవరపు చక్రి, తదితరులు పాల్గొన్నారు.

# ధరలో 'దగా' పడుతున్న మిర్చి రైతులు

### రైతు కష్టాల దోపిడీకి కేరాఫ్‌గా మారిన మధిర మిర్చి మార్కెట్

### కొంత మంది వ్యాపారులు సిండికేట్ గా మారిన వైనం.లి

### ఖమ్మం, గుంటూరు, వరంగల్ మార్కెట్ల కంటే తక్కువ ధరకు కొనుగోళ్లు

### రైతులకు అండగా ఉండాల్సిన 'రైతు సమన్వయ సమితి కమిటీల' ఊసేలేదు..



**మధిర, డిసెంబర్ 11, ప్రజాపాలన :** మధిర పరిసర ప్రాంత పరిధిలో 10 కోల్డ్ స్టోరేజీలు రన్నింగ్ లో ఉన్నాయి. వీటన్నింట్లో 10 లక్షల మిరప బస్తాలు.. అంటే 40 వేల టన్నులు నిల్వ చేసే సామర్థ్యం ఉంది. ఇక్కడికి ఏటా మన ప్రాంత రైతులతో పాటుగా పక్క రాష్ట్రమైన కృష్ణా జిల్లా రైతులు వస్తుంటారు. కరోనా కారణంగా ఎగుమతులు లేక పోవటంతో మిర్చి ధర పడిపోవడం, లాక్ డౌన్‌తో మార్కెట్లకు సెలవులు ప్రభుత్వం ప్రకటించటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ ఉంచారు. దీంతో కోల్డ్ స్టోరేజ్‌లో గిడ్డంగులన్నీ నిండి పోయాయి. పంట చేతికి అందే సమయంలో ధరల్లో కనీసం కదలికలు లేకపోవడంతో..చాలా మంది రైతులు ధర పెరుగుతదనే ఆశతో శీతల గిడ్డంగుల్లో ఇప్పటి కొంత మంది రైతులు నిల్వ చేశారు. నిల్వ చేసిన రైతులు లాభాలు పొందే అవకాశం వచ్చిన వ్యాపారుల సిండికేట్ మాయాజాలతో చాలా మంది రైతులు అమ్ముకోలేకపోయారు. రెండు నెలలుగా నాణ్యమైన మిర్చికి ధరలు పెరుగుతు, తగ్గుతు ఉన్నాయి.ఇప్పటి వరకు ఆశ, నిరాశల మధ్య ఊగిసలాడుతున్న మిర్చి రైతులకు.. ఆర్డర్లు లేక తగ్గుతున్న ధరలతో ఆందోళన చెందుతున్నారు. మధిర వ్యవసాయ మార్కెట్లో వ్యాపారాలు కొంత మంది సిండికేట్ గా మారి ఖమ్మం, గుంటూరు, వరంగల్ మార్కెట్ల కంటే క్వింటాకు సుమారు ధరలో రూ. 1000 నుండి 1500 వరకు వ్యత్యాసంతో రైతుల నుండి కొనుగోళ్లు చేస్తున్నారు. దీనితో విసుకేత్తిన రైతులు అమ్మలేకపోయారు.రైతులు ఇదేమిటి అని ప్రశ్నిస్తే క్వాలిటీ అని సాకులు చెప్తూ ఇష్టమొచ్చినట్టు ధరలు తగ్గించేస్తూ దోచుకుంటున్నారు. ఖమ్మం, గుంటూరు, వరంగల్ మార్కెట్లో ధర ఉందికదా అని అడిగితే అక్కడ కమిషన్ ఎక్కువ, తరుగు, కాటాల్లో తేడా ఉంటుందని ఆరోపిస్తారు. మార్కెట్లో మాట్లాడుకున్న ధర కంటే కోల్డ్ స్టోరేజ్ దగ్గరికి వెళ్ళాక క్వాలిటీ సాకుతో ధర ఇంకా తగ్గిస్తు కొనుగోళ్లు చేస్తున్నారు. రైతుల వద్ద తక్కువ ధరకు కొని వ్యాపారులకు మాత్రం అధిక ధరలకు అమ్మ కుంటున్నట్లు ఆరోపణలు. వ్యాపారస్థుల చేతివాటం మరింతగా రైతులను క్షోభ పెడుతోంది. దీంతో దిక్కుతోచని స్థితిలో దక్కిన ధరతో రైతులు అమ్ముకొని పోతున్నారు. కొంత మంది రైతులు అమ్ముకునేందుకు ముందుకు రావడం లేదు. మధిర మార్కెట్ పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో ఇక్కడి కోల్డ్ స్టోరేజ్ ల్లో మిర్చి నిల్వ ఉంచడానికి కానీ,అమ్ముకోడానికి రైతులు విముకంగా ఉన్నట్లు తెలుస్తుంది.

### 'రైతు సమన్వయ సమితి కమిటీ' జాడెక్కడ..?

పంట ఉత్పత్తులకు మార్కెట్లో ధర దక్కని సమయంలో ఆదుకునే రైతు సమన్వయ సమితి కమిటీ ఊసే లేదు. మధిర వ్యవసాయ శాఖ అధి కారులు, నూతనగా నియమి తులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు స్పందించి ఖమ్మం, వరంగల్, గుంటూరు నుం డి అధికంగా వ్యాపా రాలు వచ్చేలా చొరవ తీసుకోని ఇక్కడ సిండికేట్ మాయాజాలం నుండి తమను ఆదుకోవాలని మిర్చి రైతులు కోరుతున్నారు.

## సన్నవడ్లకు క్వింటాకు రూ. 2500 వెంటనే ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలి

### తెలంగాణ రాష్టంలో రైతాంగ సమస్యలపై బిజెపి పోరాటం

### బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు.

### బీజేపీ మధిర పట్టణ. మరియు రురల్ మండల ఆద్యర్యములో స్థానిక తహశీల్దార్ ఆఫీసు వద్ద ఆందోళనలు



**మధిర, డిసెంబర్ 11, ప్రజాపాలన :** పట్టణ మరియు రురల్ మండల అధ్యక్షులు పాపట్ల రమేష్ గుండా శేఖర్ రెడ్డి ఆద్యర్యంలో. రాష్ట్ర ప్రభుత్వం అవలింభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బీజేపీ రాష్ట్ర. జిల్లా పార్టీ ఆదేశాలు మేరకు. తహశీల్దార్ ఆఫీసు ముందు నిరసన వ్యక్తముచేస్తున్న బీజేపీ నాయకులు.. రాష్ట్రములో రైతులు ముఖ్యమంత్రి పిలుపుపై స్పందించి. సన్న వడ్ల ను పండిస్తే. దానివల్ల రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. కాబ్బటి సన్న వడ్లకు. క్వితాళ్ళకు 2500 రూపాయలు. రాష్ట్ర ప్రబుత్యము చెల్లించి కొనుగోలు చేయాలి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 1.లక్ష రూపాయలు రుణమాపీ వెంటనే అమలుచేయాలి.. ప్రతి సంవత్సరము ఖరీఫ్ –రబీలకు రైతు బంధు సహాయాన్ని విడుదల తేదీలను ముందుగానే ప్రకటించాలి.. కేంద్ర ప్రభుత్యము వివిధ పథకాలకు ఇస్తున్న సబ్సిడీని ( యాంత్రికరణ. సూక్ష్మ సేద్యం )వెంటనే అమలుచేసి రైతులకు అందించాలి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రాష్ట్ర ప్రభుత్యము తన వంతు ప్రీమియాన్ని చెలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. రాష్ట్రములో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలుచేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు డిమాండ్ చేశారు. పై ప్రధాన డిమాండ్లతో ఆందోళన కార్యక్రమాలు చేయుటము జరిగింది. ఈ కార్యక్రమము లో. పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్. మండల అధ్యక్షులు. గుండా శేఖర్ రెడ్డి. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సాంబశివరావు. జిల్లా నాయకులు. రామిశెట్టి నాగేశ్వరావు. కాసినా నాగభూషణము. యువమోర్చ పట్టణ అధ్యక్షుడు మిక్కినేని కృష్ణ. బీజేపీ జిల్లా నాయకులు. %ణజఅ% సోమేశ్వరావు. కుంచం కృష్ణారావు.. పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యావరపు రామకృష్ణ. రురల్ ప్రధాన కార్యదర్శి. జిల్లే పల్లి చిట్టి బాబు. పగడాల నాగేంద్రబాబు. కోనా నరసింహారావు. కిసాన్ మోర్చా జిల్లా నాయకులు. నాగభూషణరావు. మాధవ సాయి.. మినుగు శంకర్. నల్లపు జయపాల్. సాయి. ఖాజా వియా. సందీప్. వెంకటేశ్వరరెడ్డి. .యోగేశ్వరావు. ఆనందరావు. తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైకుంఠ రథాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**మేడిపల్లి, డిసెంబర్11 (ప్రజాపాలన) :** మనిషి యెక్క చివరి ప్రయాణం సౌకర్యంగా ఉండాలనే సదుద్దేశంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ భీంరెడ్డి నవీన్ రెడ్డి మరియు వాకిటి శ్రీకాంత్ రెడ్డి తండ్రి లైన కీ.శే భీంరెడ్డి సోమిరెడ్డి మరియు కీ.శే వాకిటి నర్సి రెడ్డిల జ్ఞాపకార్థంగా వైకుంఠ రథాన్ని ఉ



చితంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కు అందజేసారు, ఈ వైకుంఠ రథంను కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం పెద్దలు మాట్లాడుతూ దాతలను అభినందించారు. ఎంతో మందికి వైకుంఠ రథాల ద్వారా చివరి యాత్రను ఉచితంగా నిర్వహిస్తున్న కందాడి స్కైలాబ్ రెడ్డిని సన్మానించారు. టి.శ్రీధర్ రెడ్డి బాడీ ఫ్రీజర్ బాక్స్ ను తన తండ్రి జ్ఞాపకార్థంగా ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, అతిథులు కందాడి స్కైలాబ్ రెడ్డి,దాతలు భీంరెడ్డి నవీన్ రెడ్డి, వాకిటి శ్రీకాంత్ రెడ్డి, కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, అమర్ సింగ్, కౌడే పోచయ్య, ఎన్. మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, బొడిగే రాందాస్ గౌడ్, చిలుముల జగదీశ్వర్ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, పార్టీ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, నాయకులు బి.ఈశ్వర్ రెడ్డి, బొడిగే కృష్ణా గౌడ్, మాడుగుల చంద్రా రెడ్డి, టి.శ్రీధర్ రెడ్డి, పాశం బుచ్చి యాదవ్, బండారి రవీందర్, అలువాల దేవేందర్ గౌడ్, జావిద్ ఖాన్, చెరుకు పెంటయ్య గౌడ్, రాజరాజు, వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఫైళ్ల ప్రభు, సంతోష్ రెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ ప్రమాణం చేసిన లక్ష్మీనారాయణ గుప్తకు శుభాకాంక్షలు

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 ( ప్రజాపాలన ) :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని పరిశ్రమల భవన్ లో శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పురపాలక శాఖ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ను కూడా మర్యాద పూర్వకంగా కలిశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్, వికారాబాద్ పట్టణ తెరాస పార్టీ కోశాధికారి మాలె లక్ష్మణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో ప్లాస్టిక్ పై రైడ్



**మధిర, డిసెంబర్ 11, ప్రజాపాలన :** మధిర మునిసిపల్ కమిషనర్ ఎ. రమాదేవి ఆదేశానుసారం పట్టణంలోని మైన్ రోడ్డులోని వివిధ దుకాణలపై మునిసిపల్ సిబ్బంది ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణాలపై రైడ్ చేయడం జరిగింది. పట్టణ ప్రజలు మరియు దుకాణం దారులు ప్లాస్టిక్ వాడిన అమ్మిన వారిపై పెద్దమొత్తంలో జరిమానా విధించబడును అలాగే ప్రతి షాప్ లలో చెత్త బుట్టలను తప్పనిసరిగా వాడాలని షాప్ యజమానులకు తెలిపినారు మరియు ప్లాస్టిక్ పై ప్రతి రోజు రైడ్ చేయబడును అని తెలిపినారు. ఇట్టి రైడ్ మధిర మునిసిపల్ కె.రాము ఆధ్వర్యంలో జరిగినది.

## మున్సిపాలిటీలో వీధి కుక్కల పట్టివేత



**మధిర, డిసెంబర్ 11, ప్రజాపాలన :** మధిర మున్సిపాలిటీ పరిధిలోని వీధి కుక్కలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ కమిషనర్ రమాదేవి చైర్పర్సన్ మొండితోక లత ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది ఈ రోజు కుక్కలు పట్టుకునే ప్రత్యేక సిబ్బంది ద్వారా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో వీధికుక్కలను అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో వీధి కుక్కలను పట్టుకొని మున్సిపాలిటీకి దూరంగా వదిలి వేయనున్నట్లు కమిషనర్ తెలియజేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్వేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |



## స్వచ్ఛ సర్వేక్షన్ 2021 అవగాహన సదస్సు

### మున్సిపల్ ఛైర్పర్సన్ డా.బోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల, డిసెంబర్ 11 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా అన్ని మున్సిపాలిటీలకు ఏర్పాటు చేసిన స్వచ్ఛసర్వేక్షన్ 2021 అవగాహన కార్యక్రమనికి మున్సిపల్ ఛైర్పర్సన్ డా.బోగ శ్రావణి ముఖ్య అతిథిగా విచ్చేసి సమావేశం యందు హాజరు అయిన మహిళ సంఘ ఆర్.పి లకు మున్సిపల్ సిబ్బందికి దిశ నిర్దేశము చేశారు. జగిత్యాల జిల్లా లోని అన్ని మున్సిపాలిటీలకు అవార్డులు దక్కాలని కోరారు. ఇట్టి సమేవేశంలో మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది, మహిళ సంఘ సిబ్బంది, ఆర్.పిలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్11, ప్రజాపాలన :మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి క్లబ్ సభ్యులు నకిరికొమ్ముల రాజేంద్ర ప్రసాద్ కూతురు వేదశ్రీ పుట్టినరోజు సందర్భంగా 40 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. మంచిర్యాల వాసవి క్లబ్ నేతృత్వంలో వివిధ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న 15 మందికి, సి సి సి లోని శ్రీ సాయి వృద్ధ ఆశ్రమం లో 25 మంది వృద్ధులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ వుత్తూరి రమేష్ వాసవి క్లబ్ అధ్యక్షులు కాచం సతీష్ , కోశాధికారి నలుమాసు ప్రవీణ్ , నకిరికొమ్ముల రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు శంఖుస్థాపన

మధిర,డిసెంబర్11, ప్రజాపాలన :ఈరోజు మధిర మండలం మల్లారం గ్రామంలో 70 సంవత్సరాల తర్వాత నాంచారమ్మ తల్లి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయాల పునర్నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లవరం %వీూజ% మందడపు నాగేశ్వరరావు గారి దంపతులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## బి జె వై ఎం మండల అధ్యక్షులు ఎన్నిక



వలిగొండ ప్రజాపాలన : బిజెపి పార్టీ బలోపేతానికి శక్తి వంచిన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన బిజేవైఎం మండల అధ్యక్షుడు గుండా సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఈ సందర్భముగా మండల పార్టీ అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్ సందీప్ కుమార్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో యువకులను ప్రోత్సహించి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దంతూరి నత్తయ్య, బందారవు లింగస్వామి, కణతాల అశోక్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, బచ్చు శ్రీనివాస్, వరాంగో జు అనిల్, బన్సీలాల్, చీకటిమల్ల హరిబాబు, డొగివర్తి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 : ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ సాయిబాబానగర్ వీరస్వామి బస్తీలో నివాసం ఉంటున్న తారకేశ్వర్ (24) బాచుపల్లిలోని సినర్జిన్ ఆక్టివ్ ఇంగ్రిడియంట్స్ ప్రైవేటు లిమిటెడ్‌లో కెమిస్ట్‌గా పని చేస్తున్నాడు. అయితే ఈ నెల 1వ తేదిన విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కంపెనీ యజమాన్యంతో చర్చించి శుక్రవారం చింతల్‌లోని తన కార్యాలయంలో బాధిత కుటుంబానికి రూ.3.30 లక్షల చెక్కును పరిహారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం పాండు, సీనియర్ నాయకులు సురేష్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్‌లోని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజులు శుక్రవారం అధికారులతో కలిసి ఆశ్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని ఆశ్రమంలోని ఇంటిరియల్ మొత్తం ఫైబర్‌తో ఉండడంతో మంటలు చెలరేగాయని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. సుమారు రూ. 3 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎం.ఎస్.ఆర్.జ్యోతి, కౌన్సిలర్లు శంబీపూర్‌కృష్ణ, నర్సారెడ్డి గారి శ్రీనివాస్‌రెడ్డి, అమరం గోపాల్‌రెడ్డి, ఆనంద్, శంకర్‌నాయక్, రమాదేవి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బి.ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌తో కేసీఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

మూడు రోజులపాటు అక్కడే ఉండనున్న ఆయన.. ప్రధాని నరేంద్ర మోదీని కలిసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి కార్యాలయం ప్రధాని అపాయింట్‌మెంట్ కోరింది. అది ఖరారైతే, మోదీతో కేసీఆర్ భేటీ కానున్నారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ ప్రధాని అపాయింట్‌మెంట్ కోరడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈసారి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌సహా మరికొందరు కేంద్ర మంత్రులను కలవనున్న సీఎం.. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని కోరే అవకాశం ఉంది. ఢిల్లీలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారు. ఢిల్లీలో టీఆర్ఎస్ కార్యాలయం కోసం కేంద్రం స్థలం కేటాయించిన సంగతి తెలిసిందే.



## రైతు వేదిక నిర్మాణ పనులను పూర్తి చేయాలి:అదనపు కలెక్టర్

వలిగొండ ప్రజాపాలన : రైతు వేదికల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు పులిగిల్ల గ్రామంలో నిర్మిస్తున్న రైతు వేదిక నిర్మాణ పనులతోపాటు హనుమాన్ రైస్ మిల్లును,ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ రైతు వేదిక నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.రైస్ మిల్లు యాజమాన్యంతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని,ఐకెపిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని,ధాన్యం కొనుగోలు సందర్భంగా మిల్లర్లు ఇబ్బందులు కలిగిస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్ కుమార్,ఎంపిడిఓ గీతారెడ్డి,తహశీల్దార్ నాగలక్ష్మి,పీఆర్ ఏఈ సుగుణాకర్‌రావు,ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి,ఎంపివో ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కొరకు గిరిజన న్యాయశాస్త్ర పట్టభద్రులు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి నారాయణరెడ్డి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11, ప్రజాపాలన. 2020-21 విద్యా సంవత్సరంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ లో శిక్షణ పొందుటకు గాను జిల్లాలో అర్హత గల గిరిజన న్యాయశాస్త్ర పట్టభద్రుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ముగ్గురు అభ్యర్థులకు అవకాశం ఉందని, ఎంపికైన ప్రతి అభ్యర్థికి నెలకు 1000 రూపాయల చొప్పున 3 సంవత్సరాల పాటు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని, పుస్తకాలు, మెటీరియల్ కొరకు 6 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతంలో లక్షల రూపాయాల లోపు వార్షికాదాయం కలిగిన వారు ఈ శిక్షణ అర్హులు అని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ లోగా దరఖాస్తుతో పాటు విద్యార్హత, సంబంధిత ధృవపత్రాల జిరాక్స్ ప్రతులు జత చేసి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్ లో బెదిరించిన విషయంలో బాధితునికి మద్దతు తెలియజేయడానికి వారు పటాన్ చేరులో పర్యటించారు. జర్నలిస్ట్ సంతోష్ నాయక్ ను కలసి ఆయనకు ఎస్సీ ఎస్టీ కమీషన్ అండగా వుంటుందని తెలియజేసారు. అనంతరం డీఎస్పీ భీంరెడ్డి తో కలిసి చిలకమర్రి నర్సింహా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుల సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తున్నామంటున్న, ప్రజా ప్రతినిధులు ఇప్పటికే ఉన్న చట్టాలను గౌరవించాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినా ఎస్సీ, ఎస్టీల పై ఆధిపత్య కులాల ప్రజా ప్రతినిధుల దౌర్జన్యాలు కొనసాగుతున్నాయనడానికి ఈ సంఘటన ఉదాహరణ అన్నారు.

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ కలలను నిర్వీర్యం చేసేవారు, పౌర హక్కులను,రాజ్యాంగాన్ని ఉల్లంఘించడంలో ఎంతటి వారున్నా సహించేది లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుతున్న బంగారు తెలంగాణలో ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం చేసే వారు ఎవరైనా రాజ్యాంగం ప్రకారం శిక్షార్హులేనని అన్నారు. జర్నలిస్ట్ సంతోష్ నాయక్ ను భయభ్రాంతులకు గురిచేసి చంపుతాని బెదిరించిన ఎమ్మెల్యే ను తక్షణమే అరెస్టు చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను చిలకమర్రి నర్సింహా ఆదేశించారు. పోలీసులతో రిపోర్టర్ సంతోష్ నాయక్ ఇంటిని సందర్శించి అతనికి భరోసా ఇచ్చారు.

## వరంగల్ జిల్లాతో అవినాభావ సంబంధం ఉంది

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి

వరంగల్,డిసెంబరు 11: వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా గెలిచిన తరువాత కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశానని, పార్లమెంట్‌లో ఆర్టికల్ 370 లాంటి ముఖ్యమైన బిల్లులు, కరోనా వైరస్ వల్ల వరంగల్‌కి రావడం ఆలస్యమైందని చెప్పారు. గురువారం హన్మకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరంగల్ నగరంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో జరుగుతున్న పనులను పరిశీలించి, వాటిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించానన్నారు. వరంగల్.. హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరం, చారిత్రక నగరం, రాజకీయ చైతన్యం ఉన్న నగరం, రజకారులను తరిమికొట్టిన చరిత్ర ఉన్న నగరమని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ దేశంలో అన్ని రాష్ట్రాల్లో అమలు అవుతోంది కానీ, సీఎం కేసీఆర్ తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల తెలంగాణలో అమలు కావడం లేదని చెప్పారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య భీమా రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. వరంగల్ నగరానికి ప్రతి ఇంటికి మంచినీరు, భద్రకాళి చెరువు, వెయ్యిస్తంబాల దేవాలయం, నగరంలోని కూడళ్లు, ఎంజీఎం హాస్పిటల్ వద్ద మురుగు శుద్ధి కేంద్రం, లైబ్రరీల కోసం 5 కోట్ల రూపాయలు కేటాయించామని వెల్లడించారు. కాజిపేట దర్గా కోసం కోటి రూపాయాలతో అభివృద్ధి పనులు చేపడితే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. దేశంలోనే మొదటిసారి జాతీయ రహదారి రోడ్లను సిమెంట్‌తో నిర్మాణం చేపట్టామని, అది అతిత్వరలోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ప్రారంభిస్తామని చెప్పారు. మమునూరు ఎయిర్ పోర్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇస్తే కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పని చేస్తుందని అన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతగా వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లాతో తనకు 1996 నుండి అవినాభావ సంబంధం ఉందని, ఇక్కడ తనకు అణువణువు తెలుసునన్నా రు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ వరద వచ్చినా 10 వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆదరాబాదరా గా ఎన్నికలు పెట్టి బీజేపీని బలహీన పరచడానికి చూశారని, కానీ.. టీఆర్ఎస్ బొక్కబోర్లా పడిందని అన్నారు. వరంగల్‌లో కూడా వరదలు వచ్చాయని, ఇక్కడ కూడా పదివేల రూపాయల వరద సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు.






# ప్రజాపాలన

**సంపాదకీయం**

**శనివారం 12, డిసెంబరు 2020**

## ఆదివాసులు కోరుతున్న 'ఉపాధి హామీ'

మైదాన ప్రాంతాలకు 'డిజైన్' చేసిన ఉపాధిహామీ పథకం అమలు ప్రక్రియను ఆదివాసీ ప్రాంతాలకు యథాతథంగా అన్వయించడం తప్పు. ఏ చట్టాన్ని అయినా ఆదివాసీ ప్రాంతాలకు వర్తింపజేసే ముందు యథాతథంగా వర్తింపజేయవచ్చా అన్నది తర్కించి, సంబంధిత ప్రాంత అవసరాలకు వీలుగా ఎలాంటి మార్పులు చేయాలో చూసుకోవాలని భారత రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించింది. గ్రామీణ పేదలకు ఒక ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు)లో 100 పని దినాలు కల్పించేందుకు 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'ను ఉద్దేశించారు. కొవిడ్ వైరస్ కష్టకాలంలో ఈ ఉపాధి పథకమే దేశవ్యాప్తంగా గ్రామీణ పేదలను ఆదుకుందని ఇప్పుడు అందరూ గుర్తించారు. 'గోతులు తవ్వి గోతులు పూడ్చే' పనిగా 'ఉపాధి హామీ'ని ఎద్దేవా చేసినవారు సహితం ఇప్పుడు తామే ఆ పథకానికి ఎక్కువ నిధులు కేటాయించామని గొప్పగా చెప్పుకుంటున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం మిగిలినవారికంటే కూడా ఆదివాసీలకే ఎక్కువ అవసరం. ఎందుకంటే అడవి, వ్యవసాయం తప్ప వేరే ఉపాధి అవకాశాలు వారి ఆవాసాలలో ఉండవు. అంతేగాక ఆదివాసీల వ్యవసాయం, మౌలిక వసతులపై ప్రభుత్వం అసలు ఖర్చు చేయటం లేదనే చెప్పాలి. అందువల్ల గ్రామీణ ఉపాధిహామీ నిధులతో చేపట్టే పనులు ఈ లోటును ఎంతో కొంత తీరుస్తున్నాయి. ఉదాహరణకు విశాఖ జిల్లా కొండప్రాంతాలలో రైతులు తమ పొలాల్లో ఉన్న రాళ్ళను తీసి ఆ పొలాలు కోతకు గురికాకుండా అవే రాళ్ళతో గట్లు, కందకాల పనులను ఇప్పుడు చేసుకుంటున్నారు. ఉపాధిహామీ పథకం లేకపోతే ఈ పనులను ఊహించగలమా? తమ పొలాల్లో తాము ఈ పనులు చేసుకుంటే తమకు, తమ కుటుంబానికి అవి ఆదాయం ఇచ్చే పనులుగా మారడంతో పాటు ఆ పొలాలు బాగుపడి దిగుబడి పెరగడం దానికదే ఒక విప్లవాత్మక చర్య కాదా? ఈ ఉపాధి పథకం లేకపోతే ఇది సాధ్యమై ఉండేది కాదు. అంతమాత్రాన ఆ పథకం అమలులో లోపాలు లేవని, దాని పద్ధతుల్లో మార్చుకోవలసింది ఏమి లేదన్నట్టుగా అర్థం చేసుకోకూడదు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలను చర్చించడమే ఈ వ్యాసం ఉద్దేశం. నా మొదటి ఫిర్యాదు ఏమిటంటే, మైదాన ప్రాంతాలకు 'డిజైన్' చేసిన ఈ పథకం అమలు ప్రక్రియను ఆదివాసీ ప్రాంతాలకు యథాతథంగా అన్వయించడం తప్పు. ఈ రెండు ప్రాంతాలు భిన్నమైనవని 185ఏళ్ళ క్రితమే నాటి పాలకులు గుర్తించారు. వలస పాలకుల హయాంలో 1919, 1935 సంవత్సరాలలో ప్రవేశపెట్టిన రాజ్యాంగాలలోను, స్వతంత్ర భారతదేశం 1950 నుంచి అమలుపరచుకుంటున్న రాజ్యాంగంలోనూ ఈ తేడాను గుర్తించి ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. ఏ చట్టాన్ని అయినా, నియమాన్ని అయినా ఆదివాసీ ప్రాంతాలకు వర్తింపజేసే ముందు యథాతథంగా వర్తింపజేయవచ్చా అన్నది తర్కించి, సంబంధిత ప్రాంత అవసరాలకు వీలుగా ఎలాంటి మార్పులు చేయాలో చూసుకోవాలని వలస పాలకుల, స్వతంత్ర భారత రాజ్యాంగాలు స్పష్టంగా నిర్దేశించాయి. మైదానప్రాంత ఆదివాసేతరుల కోసం రూపొందించిన కార్యక్రమాన్ని యథాతథంగా ఆదివాసీ ప్రాంతాలకు వర్తింపజేశారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి బాధ్యత గిరిజన సంక్షేమ శాఖది. గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలు బాధ్యత గ్రామీణ సంక్షేమ మంత్రిత్వశాఖది. ఆదివాసీ ప్రాంతాలలో ఉపాధి హామీ అమలు బాధ్యతను గిరిజన సంక్షేమశాఖకు ఇచ్చి ఉండవలసింది. పాలకులు అలా ఇవ్వలేదు. ఆదివాసీలు అడగలేదు. ఆదివాసీ ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ శాఖలు 'ఐటిడిఏ' (ఇంటెగ్రేటెడ్ ట్రైబల్ డెవెలప్ మెంట్ అథారిటీ-సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ) పరిధిలో పని చేస్తాయి. అయితే గ్రామీణ ఉపాధి హామీ అమలు 'డిడబ్ల్యుఎమ్ఏ' (డిస్ట్రిక్ట్ వాటర్ మేనేజ్మెంట్ అథారిటీ-/జిల్లా నీటి యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో నడుస్తూ ఉంటుంది. దీనివల్ల తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ కార్యక్రమాన్ని మార్చుకోవడం, సిబ్బంది నియామకం, సమీక్ష, చర్యలు మొదలైనవన్నీ ఐటిడిఏ పరిధిలో ఉండవు. ఇది రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం. అయినా ఉపాధి హామీ అమలు వ్యవహారాలు అలా నడిచిపోతూ ఉన్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వెబ్‌సైట్ ప్రకారం, ఐదు జిల్లాలలోని ఐటిడిఏల పరిధిలో నమోదైన జాబ్ కార్డులు 3,86,210. ఇందులో గత ఏడాది పని పొందిన కుటుంబాలు 3,22,986. కాగా శ్రామికుల సంఖ్య 5,85,044. వీరిలో 1,25,409మంది గిరిజనేతరులు కాగా మిగిలినవారు ఆదివాసీలు. పని పొందిన కుటుంబాలకు లభించిన సగటు పని దినాలు 62 రోజులు. ఇది రాష్ట్ర సగటు కంటే ఎక్కువ. 100 రోజులు పూర్తిగా పని పొందిన కుటుంబాలు మాత్రం 79,786. అంటే పని చేసిన కుటుంబాలలో నూటికి 25మంది మాత్రమే వందరో జులు పూర్తిగా పని పొందగలిగారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం వెబ్‌సైట్ ప్రకారం గత ఏడాది (2019%--%-20) పాలనా వ్యయం, మొత్తం వ్యయంలో 0.22 శాతంగా ఉంది. ఉపాధి హామీ అమలులో ప్రధాన ఖర్చు పనివాళ్ళ వేతనాలే. పాలనావ్యయం ఆరుశాతంగా ఉండవచ్చు. అంటే అర్థం ఏమిటి? 100 రూపాయలు వేతనాల మీద ఖర్చు పెడితే 6 రూపాయలు పాలనా వ్యయం కింద లభిస్తుంది. ఏమిటి ఈ పాలనా వ్యయం అంటే, ఈ పథకంలో పనిచేసే సిబ్బంది జీతభత్యాలు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు, ప్రయాణ రవాణా ఖర్చులు ఇందులోకి వస్తాయి. ఐటిడిఏ లలో ఉపాధి హామీ పథకం అధికార యంత్రాంగంలో దిగువ, మధ్యస్థాయి అధికారులు అందరూ ఆదివాసీలే ఉంటారు. నిజానికి ఆదివాసీ ప్రాంతాలలో ఆవాస గ్రామాలు ఎక్కువ ఉంటాయి. వాటి మధ్య దూరం తక్కువేమీ కాదు. డిడబ్ల్యుఎమ్ఏఏం చేస్తుందంటే, అవసరమైన సిబ్బందిని ఆ గ్రామాలకు పంపకుండా ఆదివాసీ యువతీ యువకులతో పని చేయిస్తుంది. చాలా క్లిష్టమైన వాతావరణం, మౌలిక వసతులు లేని చోట పనిచేసే ఈ ఆదివాసీ సిబ్బందికి, మైదానప్రాంతంలో పనిచేసేవారికి వేతనాలలో తేడా ఉండదు. అధికార సౌధంలోని పై స్థాయి అధికారులు మాత్రం ప్రత్యేక అలవెన్సులు పొందుతుంటారు. విశాఖ జిల్లాలోని 11 ఆదివాసీ మండలాలు తూర్పు కనుమలపై ఉన్నాయి. వాటి డివిజనల్ కేంద్రం పాడేరు. ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉండే ఈ పాడేరు మండలంలో 2019%--%-2020 ఆర్థిక సంవత్సరానికి పాలనావ్యయం 2.18శాతం. పాడేరు పొరుగు మండలం అయిన జి. మాడుగులలో అదే ఏడాదికి అయిన పాలనావ్యయం 3.21శాతం. జి.మాడుగుల మండలంలోని సొలభం అనే పంచాయతీ ఉంది. ఆ పంచాయతీలో ఉన్న ఆవాస గ్రామాలు మొత్తం 58. అందులో మల్లిపాడు అనే ఆవాస గ్రామం వెళ్ళాలి అంటే రెండు మండలాలు దాటుకొని వెళ్ళాలి. అయితే సొలభం పంచాయతీలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్స్ ఇద్దరు మాత్రమే. ఇది ఎలా సాధ్యం? అంటే గ్రామీణాభివృద్ధి శాఖ జిఓ ప్రకారం 5 కంటే ఎక్కువ ఉన్న ఆవాస గ్రామాలు గల పంచాయతీకి ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండాలి. అదే సూత్రాన్ని గుడ్డిగా ఆదివాసీ ప్రాంతాలకు అన్వయించారు. విశాఖ జిల్లా మైదాన ప్రాంతానికి చెందిన రావికమతం మండలం టి. అర్జపురం గ్రామ పంచాయతీలో 7 ఆవాస గ్రామాలు ఉన్నాయి. అక్కడా ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు. 58 ఆవాస గ్రామాలు ఉన్న జి.మాడుగుల మండలం, సొలభం పంచాయతీలోను ఇద్దరే పోనీటి. అర్జాపురం, సొలభం ఫీల్డ్ అసిస్టెంట్లు జీతాల నిర్ణయంలో ఏమైనా తేడా ఉందా?గత ఆర్థిక సంవత్సరం (2019-%--%2020) విశాఖ ఆదివాసీ ప్రాంతంలో అయిన వేతన వ్యయం (లేబర్ బడ్జెట్) 174 కోట్ల 5 లక్షలు. కానీ పాలనా వ్యయం అందులో 1.43 శాతం(2.48 లక్షలు). 6 శాతం (10కోట్లు) వరకు ఖర్చు పెట్టుకొనే అవకాశం ఉన్నా ఎందుకని 1.43శాతం వద్దనే పాలనా వ్యయం వుండిపోయింది? జవాబు తేలికగా చెప్పవచ్చు, ఆదివాసీ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం యంత్రాంగం మీద ఖర్చు పెట్టవలసినంతగా పెట్టడం లేదు. ఆదివాసీ ప్రాంతంలోని లేబర్ బడ్జెట్ నుంచి వస్తున్న పాలనా వ్యయం అక్కడ ఖర్చు చేయకుండా మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారని మనకు అర్థమవుతోంది. ఇది రాజ్యాంగస్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. అయినా గిరిజన సంక్షేమశాఖ తన రాజ్యాంగ బాధ్యతను నిర్వహించకపోవ డం విచారకరం. దీని అర్థం ఏమిటి? 6 శాతం వరకు పాలనావ్యయం కింద ఖర్చు పెట్టుకునే అవకాశం ఉంది. ఆ ప్రకారం చూస్తే ఇంతకుముందు నేను చెప్పిన పాడేరు, జి. మాడుగులలో సిబ్బందిని పెంచుకోవచ్చును. మౌలిక వసతులు పెంచుకోవచ్చును. డిడబ్ల్యుఎమ్ఏ తన పరిధిలోని ఆదివాసీ ప్రాంతాలలో తక్కువ సిబ్బందితో ఎక్కువ పని చేయిస్తున్నది. దీనివల్ల వారు విపరీతమైన పని భారానికి, ఒత్తిడికి గురవుతున్నారు. ప్రయాణ ఖర్చులకే వారి జీతంలో అధికభాగం ఖర్చు అవుతున్నది. ఇది అవినీతికి దారి తీస్తున్నది కూడా. నిజానికి ఆదివాసీ ప్రాంతంలో పూర్తిస్థాయిలో పాలనావ్యయాన్ని అక్కడే ఖర్చు చేస్తే అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. అంతేగాక ఉపాధి పథకం పనులలో నాణ్యత పెరుగుతుంది. విశాఖ జిల్లా ఆదివాసీ ప్రాంతంలో 3,22,986 కుటుంబాలు పనిలోకి వస్తే 79,786 కుటుంబాలకు మాత్రమే 100 పనిదినాలు లభ్యమయ్యాయి. అదే పూర్తిస్థాయి పాలనా వ్యయం అక్కడే ఖర్చు చేస్తే ఈ పనిదినాల సంఖ్య బాగా పెరుగుతుంది. ఇది ఆదివాసీల హక్కు కూడా. పనులు కల్పించడం ఎంత ముఖ్యమో చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించడం అంతే ముఖ్యం. నిజానికి దీనిని సులువుగా చేయవచ్చును. పనుల కల్పనకు ఒక ఫీల్డ్ అసిస్టెంట్, వేతనాలు చెల్లించడానికి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ అనే సూత్రాన్ని ఆదివాసీ ప్రాంతాలలో పాటించాలని మేము కోరుతూ వస్తున్నాం. నిజానికి పాలనా వ్యయం మొత్తం వాడుకునే అవకాశం ఐటిడిఏల చేతికి ఇస్తే ఇది సులువు అవుతుంది. ఒక్క మాటలో చెప్పా లంటే ఆదివాసీ ప్రాంతాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు బాధ్యత గిరిజన సంక్షేమశాఖే చేపట్టి తీరాలి.

# ప్రత్యామ్నాయం ప్రభవించేనా?

జాతీయస్థాయిలో కాంగ్రెస్, రాష్ట్రాల స్థాయిలో కాంగ్రెస్‌తో పాటు ఆయా ప్రాంతీయ పార్టీలు బలహీనపడడం, విశ్వసనీయత కోల్పోవడం వల్లే బిజెపి ఎదుగుదలకు ఆస్కారం కలుగుతోందని మాటిమాటికీ రుజువవుతోంది. ఈ పరిణామాల రీత్యా దేశ రాజకీయాల్లో ఇప్పట్లో ప్రత్యామ్నాయం ఉండదని ఎవరైనా అంటే కాదనలేము కాని, ఎప్పటికీ రాదని మాత్రం చెప్పలేం. అందుకు ఆరోగ్యకరమైన చర్చ, నిర్మాణాత్మకమైన అన్వేషణ జరగాలి. శాపనార్థాలు, కవితాత్మక భావావేశాల వల్ల ప్రత్యామ్నాయాలు పుట్టవు. దేశంలో ఎన్నికలు జరిగినప్పుడల్లా ఒక పార్టీ గెలవాలని, మరో పార్టీ ఓడి పోవాలని అనుకునేవారు చాలామంది ఉంటారు. అయితే ఈ ఆకాంక్షలు ఆయా రాజకీయ పార్టీలకు చెందిన వారివైతే అర్థం చేసుకోవచ్చు కాని ఏ రాజకీయ పార్టీకి చెందని వారు కూడా ఫలానా పార్టీ ఓడిపోవాలన్న తమ ఆకాంక్షను బయటపెడుతూ ఉంటారు. ఈ ఆకాంక్షలకూ, క్షేత్రస్థాయి వాస్తవాలకూ పెద్దగా సంబంధం ఉండకపోవచ్చు. లేదా తమ మనసుల్లో ఉన్నదే క్షేత్రస్థాయి వాస్తవమని వారు భావిస్తుండవచ్చు, సోషల్ మీడియాలో ప్రకటించే అభిప్రాయాలనుబట్టి వారి ఆలోచనా విధానాలను అంచనా వేయవచ్చు కాని ఫలితాలను అంచనా వేయడానికి వీల్లేదు. దేశంలో జరుగుతున్న పరిణామాలను గ్రహించలేనివారు, కళ్లముందు జరుగుతున్న వాస్తవా లను అర్థం చేసుకోనివారు చేసే అంచనాలను విశ్లేషణలుగా తీర్మానించడానికి వీల్లేదు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఇలాంటి అభిప్రాయాలు తరుచూ వినపడుతూనే ఉన్నాయి. బీజేపీ ఏ ఎన్నికల్లో పోటీ చేసినా కేవలం మోదీ, అమిత్ షాలపట్ల వ్యతిరేకతతో, బిజెపి పట్ల సైద్ధాంతిక వ్యతిరేకతతో ఆ పార్టీ ఓడిపోవాలని అనేకమంది అనేక సందర్భాల్లో ఆశాభావం వ్యక్తం చేస్తూనే ఉంటారు. కాని అత్యధిక సందర్భాల్లో ఈ శాపనార్థాలతో నిమిత్తం లేకుండా భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. 2019 ఎన్నికల్లో బిజెపికి అత్యధిక మెజారిటీ రాదని, బొటాబొటి వస్తుందని చాలామంది భావించారు. ఉత్తరప్రదేశ్‌లో అయితే ములాయంసింగ్, మాయావతి కలిసి పోటీ చేయడం వల్ల బిజెపికి నగానికి నగం సీట్లు తగ్గిపోతాయని అనేకమంది అంచనా వేశారు. ఈ అంచనాలు సరైనవి అనుకుని ఆ దృష్టితో రాజకీయ పరిణామాలను అధ్యయనం చేస్తే బహుశా అదే జరుగుతుందేమోనని అనిపించింది. కాని 2019లో అనూహ్యంగా ఉత్తరప్రదేశ్‌లో బిజెపికి అత్యధిక లోక్‌సభ సీట్లు రావడమే కాక జాతీయస్థాయిలో కూడా మోదీ ఆధ్వర్యంలో ఆ పార్టీ 2014లో కంటే అత్యధిక స్థానాలు గెలుచుకుంది. బిజెపి పరాజయం చెందాలనుకునేవారికి కారణాలు లేవనలేం. ఆర్థిక సంక్షోభం, ధరల పెరుగుదల, కొవిడ్-%--%19 సృష్టించిన సమస్యలు, పెరుగుతున్న నిరుద్యోగం, వ్యవస్థలను నియంత్రించడం, అనేక అప్రజాస్వామిక చర్యలకు పాల్పడడం మొదలైనవెన్నో ఉన్నాయి. గతంలో కంటే ఎక్కువగా మధ్యతరగతిలో కూడా బిజెపి ఆర్థిక విధానాల వైఫల్యం పట్ల నిస్పృహ, అభద్రతాభావం, అనుమానాలు స్పష్టంగా కనపడుతున్నాయి. వలసకార్మికులకు జరిగిన ఘోరమైన అన్యాయం ఇంకా జనం కళ్లముందు కదులుతున్నది. బిజెపి మతం కార్డు, దేశభక్తి కార్డును ఉపయోగించుకోవడం మోతాదును మించిపోయింది. వీరు ఇవి తప్ప మిగతా అంశాల గురించి మాట్లాడరనే అభిప్రాయం వ్యక్తం చేసేవారు పెరిగిపోతున్నారు. ఈ రీత్యా చూస్తే బిజెపి ఆదరణ కోల్పోవడానికి వీలైన అనేక కారణాలు ఉన్నాయి. అయినప్పటికీ బిజెపి ఎదురుదెబ్బ తిన్న సందర్భాలు తక్కువగా కనపడుతున్నాయి. బిజెపి ప్రతి ఎన్నికల్లోనూ ఏదో వ్యూహరచన చేసి గెలుస్తుందని, ఆ వ్యూహరచనను తట్టుకోవడం ఇతర పార్టీలకు కష్టం అవుతుందనే వాదనలు కూడా వినపడుతున్నాయి. 'మీడియాకు, కీలక వ్యవస్థలకు స్వేచ్ఛ ఇస్తే మోదీ ప్రభుత్వం చాలా కాలం మనుగడలో ఉండదు..' అని కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ ఒక సందర్భంలో అన్నారు. కాని అందులో కూడా పూర్తి వాస్తవం ఉందని చెప్పడానికి వీల్లేదు. ఎమర్జెన్సీలో ఇంతకంటే ఘోరంగా వ్యవస్థల్ని తొక్కిపెట్టారు. అయినప్పటికీ 1977 ఎన్నికల్లో ఇందిరాగాంధీ పరాజయం చెందారు. మీడియాను, వ్యవస్థల్ని తొక్కిపెట్టినంత మాత్రాన, కొన్ని భావజాలాల్ని అణిచివేసినంత మాత్రాన, నియంతృత్వ పోకడల్ని ప్రదర్శించినంత మాత్రాన ఎన్నికల్లో మాటిమాటికీ ఎవరూ గెలవలేరు. 'ఈవీఎం అంటే ప్రతి ఓటూ మోదీకే (ఎవరీ ఓట్ టు మోదీ)' అని కునాల్ కమ్రాలాంటి హాస్య విశ్లేషకులు వ్యాఖ్యానించినంత మాత్రాన అది వాస్తవం అయ్యేందుకు ఆస్కారం లేదు. మోదీ టీమ్ గెలుపుకు ఏదో కారణం ఉన్నదన్న విషయంపై సమగ్ర దృష్టితో అధ్యయనం అవసరం. ఒక రకంగా ఆలోచిస్తే దేశంలో 2014 ముందు నుంచీ మోదీకి అనుకూలంగా ఏర్పడుతున్న ప్రజాభిప్రాయం ఇంకా సమసిపోలేదు. సరికదా కొత్త ప్రాంతాల్లో విస్తరిస్తోంది. క్షీణోపాంత ప్రయోజన సిద్ధాంతం (%ఘుష శీట సఱఎఱఅఱంష్ట్రఱఅస్త్ర ఎఖతీస్త్రఱఅఖశ్రీ బ్ఱశ్రీఱ్ఎ%) అనుసరించి మోదీపై జనానికి వెగటు పుట్టిందని చెప్పడానికి ఆధారాలు ఏమీ లేవు. మోదీ ఉపయోగిత విలువ ఇంకా తగ్గలేదని చెప్పడానికే ఎక్కువ అధారాలు కనపడుతున్నాయి. ఇందుకు అనేక కారణాలున్నాయి. ఒకటి చాలామంది భావిస్తున్నట్లుగా మోదీ జనాదరణ ఇంకా తగ్గలేదు. కొత్తకొత్త పద్ధతులతో కొత్తకొత్త విన్యాసాలు ప్రదర్శిస్తూ తన వినూతనత్వాన్ని ఆయన ఇంకా కాపాడుకోగలుగుతున్నారు. ఒకో రాష్ట్రానికి ఒకో వ్యూహాన్ని అవలంబిస్తున్నప్పటికీ మోదీ ప్రతి రాష్ట్రంలోనూ తన ప్రబావం చూపే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా వారసత్వ రాజకీయాల్ని, ఆ రాష్ట్రాల్లో జరిగిన అవినీతిని ఎండగడుతూనే పుల్వామా, సైనికులు, రామమందిరం వంటి భావోద్వేగ అంశాలను ఉపయోగించుకుంటున్నారు. అవినీతి గురించి ఎంత మాట్లాడినప్పటికీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున నిధుల్ని ప్రవహింపచేయడంలో బిజెపి వెనుకాడదు. అందుకు ఆ పార్టీకి వ్యాపారవేత్తలతో ఉన్న సాన్నిహిత్యం తోడ్పడుతుందనడంలో సందేహం లేదు. అంతేకాక ప్రతి రాష్ట్రంలోనూ ఎంతో ముందు నుంచి బిజెపి సంస్థాగతంగా బలోపేతం అయ్యేందుకు, కులాలు, ఉపకులాలు, మతాలవారీగా ఓటర్లను విభజించేందుకు చర్యల్ని ప్రారంభిస్తుంది. ఉదాహరణకు వచ్చే ఏడాది జరిగే పశ్చిమబెంగాల్ ఎన్నికలకు బిజెపి ఎప్పటి నుంచో సిద్ధంగా ఉన్నది. బిజెపి ఎదుగుదలకు ఆ పార్టీ అగ్రనేతలే పూర్తి కారణం కాదు. ప్రతిపక్షాలు కూడా దాని ఎదుగుదలలో ప్రధానపాత్ర పోషిస్తున్నాయని చెప్పక తప్పదు. ముఖ్యంగా జాతీయస్థాయిలో కాంగ్రెస్ బిజెపికి వ్యతిరేకంగా బలమైన పార్టీగా అవతరించడంలో గత ఆరేళ్లుగా చేసిన ఏ ప్రయత్నమూ అంతగా విజయవంతం కాలేదు. కొన్నిచోట్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పటికీ ఆ ప్రభుత్వాలను కాపాడుకోవడంలో విఫలం అయింది. మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో కొన్ని ప్రత్యేక కారణాల వల్ల ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో బిజెపి విజయవంతం కాలేకపోయినప్పటికీ మధ్యప్రదేశ్, కర్ణాటకలో ఆ పార్టీ ఫార్ములా విజయం సాధించింది. అధికార పార్టీల ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి వారిని తమ పార్టీ టికెట్‌పై పోటీ చేయించి గెలిపించిన వ్యూహం ఈ రెండు రాష్ట్రాల్లో ఫలించింది. మధ్యప్రదేశ్‌లో వృద్ధ నేతలను ప్రోత్సహించి, జ్యోతిరాదిత్య సింధియా వంటి నేతలను విస్మరించడం వల్ల జరిగిన నష్టం ఇప్పుడు స్పష్టంగా అనుభవంలోకి వచ్చింది. మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక సహా దేశంలో తాజాగా ఉప ఎన్నికలు జరిగిన అనేక ప్రాంతాల్లో బిజెపి తన ప్రాభవం చాటుకుంది. తెలంగాణలో గత లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన రెండో ఉపఎన్నికలో బిజెపి విజయం సాధించడం విస్మరించదగిన అంశం కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి ప్రవేశించడం కష్టమని ఒకప్పుడు వాదనలు వినపడేవి. కాని తెలంగాణలో ఈ వాదనకు ఇప్పుడు గండిపడుతోంది. జాతీయస్థాయిలోనే కాదు, అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలహీనపడి ప్రతిపక్ష స్థానాన్నో, అధికార పీఠాన్నో బిజెపికి వెండిపళ్లెంలో పెట్టి ఇవ్వడమే ఇందుకు కారణం. కేవలం ట్వీట్‌ల ద్వారానో, పత్రికా ప్రకటనల ద్వారానో బిజెపిని, నరేంద్రమోదీని జాతీయస్థాయి కాంగ్రెస్ నేతలు విమర్శిస్తే సరిపోదని, మొత్తం కాంగ్రెస్ వ్యవస్థనే ప్రక్షాళనం చేసి కొత్త వర్గాలతో పార్టీని అంతటా పునర్నిర్మించాల్సిన అవసరం ఉన్నదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఉదాహరణకు బీహార్‌లో గత కొన్ని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలం క్రమంగా తగ్గిపోతూ వస్తున్నది. 2015లో కేవలం 41 సీట్లకు పోటీ చేసి 27 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ ఇప్పుడు 70 సీట్లకు పోటీ చేసి 20 సీట్లే సాధించింది. మిగతా 50 సీట్లు బిజెపికి అనుకూలంగా మారాయనడంలో సందేహం లేదు. అదే కాంగ్రెస్ సంస్థాగతంగా తనను తాను బీహార్‌లో బలోపేతం చేసుకుని ఉంటే బిజెపికి అడ్డుకట్ట వేయగలిగేదేమో. మోదీని ఆడిపోసుకోవడం కన్నా నిర్మాణాత్మకంగా వ్యవహరించగలిగిన శక్తి కాంగ్రెస్‌కు లేదని దీనితో తేలిపోయింది. నిజానికి వామపక్షాలకు కేవలం 29 సీట్లే ఇచ్చినప్పటికీ వాటిలో సగానికి పైగా గెలుచుకోలిగాయి. కేవలం రాష్ట్రీయ జనతాదళ్ మాత్రమే బిజెపి ధాటిని అడ్డుకోవడానికి ఒంటరి పోరు చేయాల్సి వచ్చింది. జాతీయస్థాయిలో కాంగ్రెస్ బలహీనపడడం, రాష్ట్రాల స్థాయిలో



కాంగ్రెస్‌తో పాటు ఆయా ప్రాంతీయ పార్టీలు బలహీనపడడం, విశ్వసనీయత కోల్పోవడం వల్లే బిజెపి ఎదుగుదలకు ఆస్కారం కలుగుతోందని మాటిమాటికీ రుజువవుతోంది. బీహార్‌లో జనతాదళ్ (యు) ఈ ఎన్నికల్లో బలహీనపడితే ఆ పార్టీతో స్నేహం చేసిన బిజెపికి గతంలో కంటే ఎక్కువ సీట్లు పెరిగాయి. ఉత్తరప్రదేశ్‌లో ఒకప్పుడు ములాయంసింగ్ యాదవ్‌ను ముఖ్యమంత్రి చేసిన జనతాదళ్ కనుమరుగైంది. కర్ణాటకలో ఒకప్పుడు దేవెగౌడను ముఖ్యమంత్రిని చేసిన జనతాదళ్ ఇప్పుడు క్షీణదశలో ఉన్నది. బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలోని మరో జనతాదళ్ కూడా చరిత్రపుటల్లో కలిసిపోయేందుకు ఎక్కువ కాలం పట్టదేమో నని ఈ ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతోంది. జనతాదళ్ సంగతి అటుంచి ప్రాంతీయ పార్టీల్లో అత్యధికం ఇప్పుడు అస్తిత్వ పరీక్షను ఎదుర్కొంటున్నాయి. ములాయం, మాయావతి వంటి ప్రాంతీయ పార్టీల నేతలు అవలంబించిన అవకాశ వాద రాజకీయాలు, అవినీతి, అరాచక పాలన ఉత్తరప్రదేశ్‌లో బిజెపి బలపడడానికి ఆస్కారం కలిగించింది. ఈ పరిణామాల రీత్యా దేశ రాజకీయాల్లో ఇప్పట్లో ప్రత్యామ్నాయం ఉండదని ఎవరైనా అంటే కాదనలేము కాని, ఎప్పటికీ రాదని మాత్రం చెప్పలేం. అందుకు ఆరోగ్యకరమైన చర్చ, నిర్మాణాత్మకమైన అన్వేషణ జరగాలి. శాపనార్థాలు, కవితాత్మక భావావేశాల వల్ల ప్రత్యామ్నాయాలు పుట్టవు.

# కూరగాయల సెంటర్ ఏర్పాటు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలంటౌన్, ప్రజాపాలన :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య భద్రాచలం పట్టణంలోని డబల్ బెడ్‌రూమ్ ఇళ్లనిర్మాణం, కరకట్ట ప్రాంతం, కొత్త మార్కెట్ లోని కూరగాయలు అమ్మే వారి సెంటర్ ఏర్పాటు చేయాలని అని పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు కలిసి పరిశీలించారు ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారు పర్యటన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ పాత మార్కెట్ కొత్త మార్కెట్ కలియతిరిగారు వారిని కొందరు వ్యాపారస్తులు మార్కెట్ కి దుకాణ సముదాయం మాకు చూపించాలి అని అడగడం జరిగింది అనంతరం మార్కెట్ యార్డ్ నందు సమావేశంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రేపు అనగా శనివారం వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు నిరంజన్ రెడ్డి మరియు రవాణా శాఖ మంత్రి ఇ పువ్వాడ అజయ్ కుమార్ వస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తెల్లం వెంకట్రావు మాజీ జెడ్పిటిసి అన్నం సత్యాలు చర్ల పి ఎస్ సి చైర్మన్ రవి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరిత జగిత్యాలనే మా లక్ష్యం

– మున్సిపల్ చైర్‌పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్



**జగిత్యాల, డిసెంబర్ 10 (ప్రజాపాలన) :** జగిత్యాల పట్టణ 15వ వార్డులో హరితహారం కార్యక్రమంలో బాగంగా వీదుల్లో సిసి రోడ్డు ఉండి మొక్కలు పెట్టడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి సిసి రోడ్డు కటింగ్ చేసి గుంతలు తవ్వే కార్యక్రమాన్ని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్ ప్రారంభించారు. శ్రావణి మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అన్నీ వార్డుల్లో సిసి రోడ్డు ఉండి మొక్కలు పెట్టడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి గుంతలు త్రవ్వి మొక్కలు నాటుతమని, హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసి పట్టణాన్ని హరిత జగిత్యాలగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చైర్పర్సన్ శ్రావణి అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, కూతురు రాజేష్, మరియు తెరాస నాయకులు కూతురు శేఖర్, సిరికొండ రాజయ్య, కొత్తకొండ అంజయ్య మరియు మున్సిపల్ సిబ్బంధి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్ల ప్రమాదాల నివారణ అవగాహన సదస్సు




**సారంగాపూర్, డిసెంబర్ 11 (ప్రజాపాలన):** సారంగాపూర్ మండలం పెంబట్ల మరియు లక్ష్మీదేవిపల్లి గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ మొబైల్ వాహనం ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వాహన దారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీస్ కళాబృందం సభ్యులచే రోడ్లపైన మోటార్ సైకిల్ నడిపేవారు హెల్మెట్.. కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పకుండ ధరించాలని ఎస్ఐ కిరణ్ కుమార్ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాటివల్ల జరిగే ప్రమాదాల గురించి వీడియో రూపంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

# ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించిన - మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల, డిసెంబర్ 11 (ప్రజాపాలన) :** ధర్మపురి కేంద్రంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేత జగిత్యాల శాసన సభ్యుడు డా: సంజయ్ కుమార్ కోరుట్ల శాసన సభ్యుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ జడ్పీటీసీ బత్తిని అరుణ ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2016 వికలాంగుల చట్టం అవగాహన కల్పించాలి

## జిల్లా వికలాంగుల సంఘాల నాయకులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 ( ప్రజాపాలన ) :** 2016 వికలాంగుల చట్టాన్ని అవగాహన కల్పించాలని డిడబ్ల్యుఒ అధికారిణి లలితకుమారికి జిల్లా వికలాంగుల సంఘాలు విజ్ఞప్తి చేశాయి. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రం ఎన్నెపల్లిలోని బాల రక్షణ భవనంలో వికలాంగుల 2016 చట్టాన్ని పకడ్బందీగా అమలు పర్చాలని వికలాంగుల సంఘాలు కోరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగులకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సులో సీటు ఇవ్వాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో, బ్యాంకులలో ర్యాంపులు ఏర్పాటు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా నడవలేని వారికి 3 వీలర్ మోటారు వెహికిల్ ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్‌లలో 5% రిజర్వేషన్ కల్పించి ఇల్లు ఇవ్వాలని, బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బివిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కావలి నర్సిములు, డిఆర్డిఎ జిల్లా అధ్యక్షులు, యాదయ్య, జిల్లా అధ్యక్షుడు దశరథ్, ఐటీఐ నర్సిములు, సుదర్శన్, జెర్ణయ్య, పాండు వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.

# పంచాయితిరాజ్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ జి.రవి



**సారంగాపూర్, డిసెంబర్ 11 (ప్రజాపాలన) :** సారంగాపూర్ మండల పరిషత్తు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ మాట్లాడుతూ తెలంగాణ నూతన పంచాయితి రాజ్ చట్టం 2018 పై కార్యదర్శులు సర్పంచులు ఉప సర్పంచులు ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఒక రోజు అవగాహన సదస్సులో కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ పంచాయితిరాజ్ 2018 చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని గ్రామంలో చేపట్టవలిసిన పనులు ఎదురుకాబోయో సమస్యలు గ్రామసభల ద్వారా పరిష్కారించుకోవలని తెలిపారు. చట్టంపై అవగాహన లేకపోవడం వలన ఫిర్యాదుల ద్వారా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కేటాయించిన నిధులు ఖర్చు చెసిన వివరాలు చేయవలసిన పనుల గురించి ఆన్లైన్ లో లేదా రికార్డుల్లో నమోదు చేసి ప్రతి రెండు నెలలకోసారి చర్చించుకోవాలని కొత్త చట్టంపై పంచాయితి సెక్రటరిలు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఖర్చులు కరెంట్ బిల్లులు సానిటేషన్ పనులు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రజల్లో అవగాహన ప్రతిరెండు నెలలకోసారి సమావేశం నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తహశీల్దార్ తిరుమల్ యంపిడిఓ పుల్లయ్య డిఎల్పిఓ ఎంపిఓ పాల్గోన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - పేట భాస్కర్



**జగిత్యాల, డిసెంబర్ 11 (ప్రజాపాలన):** జగిత్యాలలోని ఎస్ఆర్ఎస్పి గెస్ట్ హౌస్‌లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేట భాస్కర్ అన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలనే మతోన్మాద శక్తుల కుట్రలను భగ్నం చేస్తు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే లక్ష్యంగా డిసెంబర్15 న హైదరాబాద్‌లో దళిత ప్రజాసంఘాల ఐక్య వేదిక సదస్సును ఏర్పాటు చేసినట్లు పేట భాస్కర్ తెలిపారు. జిల్లా కన్వీనర్ చిర్ర గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి కాంపెల్లి హన్మండ్లు జిల్లా అధికార ప్రతినిధి దుమాల రాజ్ కుమార్ జిల్లా కో-కన్వీనర్లు అంతడ్పుల గంగారాం బెక్కెం జనార్ధన్ నల్లూరి కిషన్ పట్టణ అధ్యక్షులు ఎనుగందుల మోహన్ మెట్పల్లి కోరు ట్ల డివిజన్ అధ్యక్షులు తెడ్డు బాల్రా జు బిట్కు న్యాయమూర్తి జాగర్ల రాజయ్య నక్క చంద్రమౌళి అంజ య్య తిరుపతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. టిఏవైఎస్ జిల్లా డివి జన్ మండల కమిటీల నియమకం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా కొంగర పవన్ జిల్లా కోశాధికారిగా కల్లెపల్లి అంజనే యులు జగిత్యాల డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పోడేటి వెంకటేష్ జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులుగా మారంపల్లి అంజ య్యను నియమిస్తునట్లు టిఏవైఎస్ రాష్ట్ర పేట భాస్కర్ ప్రకటించారు.

# తహశీల్ద్దారు వినతిపత్రం అందజేత



**వలిగొండ, ప్రజాపాలన :** మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు గురువారం రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బిజెపి ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి స్థానిక తహశీల్దార్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు గార్ల పిలుపు మేరకు ధర్నా నిర్వహించామని,రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర క్వింటాలుకు 2,500/-రూపాయలు చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భముగా ఇచ్చిన హామీ ప్రభుత్వం రుణమాఫీ అమలు పరచాలని, కౌలు రైతులకు రైతు బంధు అందజేయాలని, పిఎం పసల్ భీమాయోజనలో రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించి రైతులను ఆదుకో వాలని అన్నారు. దంతూరి సత్తయ్య,రావుల పద్మా రెడ్డి,బందారపు లింగ స్వామి, కనతాల అశోక్ రెడ్డి,బచ్చు శ్రీనివాస్,గుండా సందీపు,బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరణ



**వలిగొండ ప్రజాపాలన :** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి వలిగొండ గ్రామానికి చెందిన శీలం స్వామి సుమారుగా 100 పుస్తకాలను గురువారం గ్రంథాలయం చైర్మన్ పల్లేర్ల ప్రకాష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మైసోళ్ల మత్స్యగిరి, సల్వాద్రి రవీందర్, రాపోలుపవన్‌కుమార్, గ్రంథాలయం ఇంచార్జ్‌పిట్టల ఆంజనేయులు, పన్నీరు భరత్ పాల్గొన్నారు.

# మత్స్యగిరి ఆలయంలో స్వాతి కళ్యాణం



**వలిగొండ, ప్రజాపాలన :** మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో శుక్రవారం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారి కళ్యాణం అంగరంగ వైభముగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి దంపతులు, అర్చకులు, ఆలయ సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి తగదాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**జగిత్యాల, డిసెంబర్ 11 (ప్రజాపాలన):** బీరుపూర్ మండలం కమ్మునూర్ గ్రామానికి చెందిన తోట నరేందర్ తన తండ్రి వారసత్వం నుండి వచ్చిన సర్వే నెం 63/22/10 రెండు ఎకరాల భూమిని పట్టా చేయడం జరిగింది. తన తండ్రి మొదటి భార్య వారసులు నాదే భూమి అని తిరగబడుతు బెదిరిస్తున్నారు. తన భూమిని తనకు ఇప్పించగలరని గురువారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు.

# 7లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజి పనులు ప్రారంబించిన జడ్ పి టి సి వేల్పుల రవి



**మందమర్రి, డిసెంబర్ 11 ప్రజాపాలన :** మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయితీ పరిదిలోని డ్రైనేజి పనులను జడ్ పి టి సి వేల్పులు రవి, ఎం పి పి గుర్రం మంగా శ్రీనివాస్ గౌడ్ లు శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా వేల్పుల రవి మాట్లాడుతూ గ్రామంలోని ఒకటవ వార్డులో డిఎంఎఫ్టీ నిదుల నుండి 7లక్షల రూపాలయ వ్యయంతో సైడ్ డ్రైనేజిల నిర్మాణం చేపడుతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, ఎంపిటిసి శీలం సూరమ్మచిన్నయ్య, వార్డు సభ్యురాలు సల్లూరి లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి కొండు ప్రశాంత్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్ష్యుడు వేల్పుల సాగర్ నాయకులు నారాయణ రావు, జాడి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లకు రూ. 2500 మద్దతు ధర ప్రకటించాలి

## కోటపల్లి మండల బిజెపి అధ్యక్షుడు కృష్ణ యాదవ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 (ప్రజాపాలన) :** రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 2500 రూపాయల మద్దతు ధరను బేషరతుగా ప్రకటించాలని కోటపల్లి మండల బిజెపి అధ్యక్షుడు కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు శుక్రవారం కోట్ పల్లి మండల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు క్రిష్ణ యాదవ్ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించి మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు రుణ మాపి ఒకే దఫా లక్ష రూపాయలు మాఫీ చేయాలని మక్కలు ఎటువంటి అభ్యంతరం లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు కేరెల్లి నరేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కావలి చంద్రయ్య, యువ మోర్చా అధ్యక్షుడు బల్వంతు రెడ్డి, సిఎచ్ శ్రీకాంత్, జగదీశ్, మల్లేశం, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శివకుమార్, ప్రకాశ్, దుర్గయ్య, శ్రీనివాస్, రవి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**వలిగొండ, ప్రజాపాలన :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరంలాంటిదని సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోల్నేపల్లి గ్రామానికి చెందిన మిరియాల గణేష్ అనారోగ్యంతో బాదపడతూ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది 2 లక్షల చెక్కును స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హైదరాబాద్ క్యాంప్ కార్యలయంలో బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు శివశాంతి రెడ్డి,మదర్ డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి,పహిల్వాన్ పురం సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సొంత నిధులతో 108 వాహనం ప్రారంభం



**బాలాపూర్: ప్రజాపాలన న్యూస్ :** మహేశ్వరం నియోజకవర్గం లోనీ బాలాపూర్ మండలం లో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రి సొంత నిధులతో 108 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మన తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ బాలాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బాలాపూర్ మండలం లోని ప్రజలు వైద్యం పట్ల ఎవరు కూడా వెనుకాడవద్దని ఎప్పుడు ఎక్కడ ఏది జరిగినా మీకు అందుబాటులో ఉ ండే విధంగా 108 వాహనాన్ని అందించడం జరిగిందినీ మంత్రి తెలిపారు. నా నియోజకవర్గంలో ఎప్పటి నుంచో గ్రామీణ ఆరోగ్య అభివృద్ధికి నా వంతు సహాయ పడతాను అని అన్నారు. వీధి దావకాన ప్రతి కాలనీలో ఉండేటట్లు చేస్తున్నాం ఇంకా చేస్తాం అన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల ఇక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొన్ని ఆటంకాలు జరిగాయి కంపౌండ్ గోడ మళ్లీ పునర్నిర్మాణం చేయమని ప్రజా ప్రతినిధులకు అధికారులకు సూచనలు ఇచ్చారు. పేద ప్రజలకు ఎక్కడ ఎప్పుడు ఏం జరిగినా సమ యం వృధా చేయకుండా 108 వాహనాన్ని అధిరోహించి ఎల్లవేళలా ప్రజల ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం ఆలోచనలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, యు.పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఉమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ గోవర్ధన్ రెడ్డి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, భారత గ్రామ నవ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రమా జ్యోతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాలాజి, డాక్టర్ బర్కతుల్లా, మీర్పేట్ కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్దాల లావణ్య బీరప్ప, మరియు టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, 108 కోఆర్డినేటర్లు ఆశా వర్కర్లు మారి స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్లు వెంకన్న, కాలనీవాసులు టిఆర్ఎస్ అభిమానులు టిఆర్ఎస్ యువ కులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా పలు కాలనీల్లో మంచి నీళ్ల ప్రారంభం



**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ డివిజన్ బండారి మనోహర్ ఆధ్వర్యంలో శ్రీ సాయి ఎంక్లేవ్, సాయి గణేష్ కాలనీ కృష్ణ మంచినీటి సరఫరాను ప్రారంభించిన మంత్రి సబితమ్మ మాట్లాడుతూ ఇంటింటికి తాగు మంచినీటి సరఫరాను అందించడంలో భాగంగా వేసవికాలంలో దాహార్తిని తీర్చడానికి పక్కా ప్రణాళికతో మంచినీటి సరఫరాను అందజేస్తామని తెలిపారు. మంచి నీళ్ల ను వృధా చేయకుండా అవసరాలకు అనుగుణంగా వాడుతూ వచ్చే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని కాలనీవాసులు అందరికీ మంచినీళ్లు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. కాలనీ వాసులు అందరూ సబితమ్మ కు స్థానిక కార్పొరేటర్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బడంగ్పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారి మనోహర్ , కార్పొరేషన్ కార్పొరేటర్లు మరియు కాలనీ వాసులు , టీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్-19 బాధిత కుటుంబాలకు డ్రై రేషన్ పంపిణీ



**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవిడ్ బాధితులకు డ్రై ఫుడ్ పంపిణీలు జరిగాయి. భారత గ్రామ నవ నిర్మాణ సంస్థ మారి స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు 5 కుటుంబాలకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా డ్రై రేషన్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... మారి స్వచ్ఛంద సంస్థ వాళ్లు కొవిడ్19 మొదలైనప్పటి నుండి అనేక కుటుంబాలకు డ్రై రేషన్ పేద ప్రజలకు అందించడంలో ప్రజల తరపున మారి స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రమా జ్యోతి, వారి బృందానికి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మారి స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ వెంకన్న, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, మారి కౌన్సిలర్లు సురేందర్, అశోక్, మరియు మారి ఛాంపియన్ శివాని రెడ్డి, బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ మంత్రి చంద్రశేఖర్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెం బర్ 11 ( ప్రజాపాలన ) :** మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ ను భారతీయ జనతా పార్టీలోకి రావాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆహ్వానించినట్లు విశ్వస నీయ సమాచారం. శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ ఇంటికి బిజెపి జాతీయ ఉపాధ్య క్షురాలు డికె అరుణ, మాజీ ఎమ్మె ల్సీ ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ ప్రభాకర్ లు తేనీటి విందుకు వచ్చిన సంద ర్భాన్ని పురస్కరించుకొని బిజెపిలోకి రావాలని ఆహ్వానాన్ని వారికి తెలి పారని మంత్రి విశ్వసనీయ సన్నిహి తుల ద్వారా సమాచారం. తెలంగా ణలో ఊపందుకుంటున్న బిజెపి మొన్న దుబ్బాక నిన్న హైదరాబాద్ జిహెచ్ఎంసి రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ జెండా వేస్తామని కేంద్రం ధీమా వ్యక్తం చేయడంతో మాజీ మంత్రులు ఇతర పార్టీ నాయకులతో మంతనాలు జరుపుతున్న బిజెపి పార్టీ నాయ కులు. ఇటు గ్రామాలలో యువత కూడా బిజెపికి మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. గ్రామ స్థాయి కమిటీలు మండల స్థాయి కమిటీలు త్వరలో వేయనున్నట్లు వినికిడి. డాక్టర్ ఎ.చంద్రశేఖర్ ప్రజాపాలన జిల్లా ప్రతినిధితో ఫోన్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకునే అవకాశాలు సన్నగిల్లాయని అన్నారు. నాకు తోడుగా అండగా ఉండే నన్ను నమ్మిన ముఖ్య వ్యక్తులు, కార్యకర్తలు, యువ ప్రభంజనం ఆలోచనలను స్వీకరించిన తరువాత త్వరలో బిజెపి లోకి చేయనున్నట్లు తెలిపారు. వికారాబాద్ లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి సభాముఖంగా నా మంది మార్బలంతో బిజెపిలోకి చేరుతాను అన్నారు. శివప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్, నవీన్ తదితరులు తేనీటి విందులో భాగస్వాములయ్యారు.

## యాదవరెడ్డి కాలనీ ముఖద్వారం ప్రారంభం



**బాలాపూర్, ప్రజాపాలన న్యూస్ :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్మాస్గూడ గ్రామం వినాయక హిల్స్ లో ఉన్న యాదవరెడ్డి కాలనీ ముఖద్వారాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అల్మాస్గూడ ఉన్న కాలనీ వాసులు గతంలో వర్షాలు కారణంగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. గుంతలు పడిన ప్రదేశాల్లో తొందరగా మరమ్మతులు చేయాలని స్థానిక కార్పొరేటర్లు కు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గృహానికి ద్వారం ఎంత ముఖ్యమో.. కాలనీకి ముఖద్వారం చాలా ముఖ్యం అన్నారు. కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, స్థానిక కార్పోరేటర్ బోయపల్లి దీపిక శేఖర రెడ్డి, బడంగ్పేట్ టిఆర్ఎస్ పార్టి అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి అంటున్న బీజేపీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజాపాలన :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు ఈ రోజు భారతీయ జనతా పార్టీ చర్ల మండల సీనీయర్ నాయకులు సాధం లోకనాధం ఆద్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సన్న వడ్లు సాగు చేయాలని ఇచ్చిన సూచన మేరకు సన్న వడ్లు సాగు చేసిన రైతులకు క్వింటాకు ఇరవై ఐదు వందలు ప్రభుత్వం చెల్లించి కొనుగోలు చేయాలి. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామంటూ ఇచ్చిన ఎన్నికల హామీని వెంటనే రైతులందరికీ అందేలా అమలు చేయాలి. కౌలు రైతులకు రైతు బంధు పథకం వర్తింప చేయాలి. ప్రతి సంవత్సరం రైతు బంధు సహాయం విడుదల తేదీలను ప్రకటించాలి. కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యవసాయ పథకాలకు ఇస్తున్న సబ్సిడీని (సూక్ష్మ సేద్యం, యాంత్రీకరణ) వెంటనే అమలు చేసి రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రీమియాన్ని చెల్లించి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి. అంటూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేయుట జరిగింది. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రావుల పల్లి రమేష్, సాధం లొకనాధం, జిల్లా నాయకులు పాసిగంటి సంతోష్ గారు,మండల కన్వీనర్ పుగాకు పూర్ణ చందు, మండల యువమోర్చా నాయకులు కొండేటి శేఖర్,ఇర్పా అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు, ప్రజాపాలన :** స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రైతులందరూ సన్న వడ్లు వేయాలని చెప్పి ఆంక్షలు విధించారు, సన్న వడ్లు రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించి ఇస్తానని చెప్పి వాగ్దానం చేసినారు, ముఖ్యమంత్రి మాట నమ్మి రైతులందరూ సన్న వడ్లు వేశారు కానీ దిగుబడి రాకుండా అకాల వర్షాల వల్ల ఎంతో నష్టపోయారు అయినా కూడా నష్టపరిహారం కూడా ఇవ్వలేదు , కావున ముఖ్య మంత్రి పంట నష్టపోయిన రైతుల కు నష్ట పరిహారంతో పాటు, సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటా కు 25 వందల రూపాయలు చొప్పు న రైతులకు కలిపించాలని చెప్పి భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను, టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పి హామీ ఇచ్చి రెండేళ్లు పూర్తయినా కూడా ఇంతవరకు రైతులకు రుణమాఫీ చేయలేదు వెంటనే రుణమాఫీ చేయాలి, ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలి, రైతుబంధు కింద ఇచ్చే డబ్బులు ఖరీఫ్ పంట గాని రబీ పంట గాని ఇచ్చే ప్రతి సంవత్సరం రైతులకు ఏ నెల లో ఇస్తారు ముందస్తుగానే తేలియచేయాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుచిలుకూరి రమేష్ డిమాండ్ చేసినారు, అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాదు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రాజేష్, యువ మోర్చా మండల అధ్యక్షుడు భానోత్ సురేష్, బిజెపి మండల కార్యదర్శి భూక్య రమేష్, సిరిపురపు గోపాలరావు, పుల్లారావు, కొమ్మినేని సత్యనారాయణ, కిరణ్, వందనపు సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు




**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి మన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆమె ప్రసంగించారు.... వికలాంగులను అన్నివిధాల ఆదుకుంటామని అన్నారు. ఇప్పుడున్న కరోనా మహమ్మారి నష్టపోయిన వారికి అండగా ఉంటూ కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేస్తాం, అదేవిధంగా చిన్న తరహా చేతివృత్తుల ప్రోత్సహించే అవకాశం ఉంటుంది నీ అన్నారు. మాజీ వైస్ చైర్మన్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.... వికలాంగులుగా చాలా ఇబ్బందులు పడుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని వారికి ఉపాధి ఉండే విధంగా ఆదుకోవాలని మంత్రి గారిని కోరారు. అందుకు గాను భవనాన్ని ఏర్పాటు చేసి వారికి సహకరించాలని ఆయన కోరారు. డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ... ఈ వికలాంగులకు చేయూత కల్పించాలని ప్రతి ఒక్కరూ వారికి తోడుగా ఉండి ఆదుకోవాలని ప్రజలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు పేరుపేరునా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, స్థానిక కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, ముత్యాల కృష్ణ, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు, మరియు వికలాంగులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడుతా:కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11ప్రజాపాలన :** నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి అన్ని విధాలా పాటుపడుతానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. నూతనంగా ఎన్నికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు శుక్రవారం చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కెటిఆర్ ప్రకటించిన విధంగా ప్రభుత్వం సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని తెలిపారు. నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువశక్తి అధ్యక్షులు పి.వికాస్నాయి, తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక కార్యదర్శి జి.శ్రీనివాస్నాయి, చైర్మన్ ఎస్.రవిబాబు, అధ్యక్షులు రేనయ్యనాయి, ప్రధాన కార్యదర్శి పరమేష్నాయి, ఉపాధ్యక్షులు ఎస్.బలేశ్వర్, మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సురేష్నాయి, కోశాధికారి మహేందర్, మీడియా ప్రచార కార్యదర్శి ప్రవీణ్నాయి, జాయింట్ సెక్రటరీ కుమార్, సలహాదారులు లింగం, ఆర్గనైజర్లు గోపాల్, వెంకటేష్, నిరంజన్, స్వామి, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్నాయి, ఎం.యాదగిరి నాయి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి వలసలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ప్రజాపాలన :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్రీరాంపురం కాలనీకి చెందిన 40 కుటుంబాలు బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మోకాళ్ళ నాగ శ్రవంతి రాష్ట్ర నాయకులు కన్నె దారి వరప్రసాద్ జిల్లా నాయకులు గుగులోతు బాలు నాయక్ మండల అధ్యక్షులు చుక్కపల్లి బాలాజీ దాసరి వెంకటరమణ కోటేశ్వరి బెల్లంకొండ అనిత మేకల రామారావు బానోత్ వెంకట్ తేజావత్ వెంకటేష్ కైపు వెంకట రామి రెడ్డి సునీత రమణ మొదలగువారు పాల్గొన్నారు.

## మద్యం తాగితే మరణమే!



ఇది మద్యం తాగేవారందరికీ వర్తించే మాటే అంటున్నారు లండన్ పరిశోధకులు. మద్యం ఎక్కువ తాగితే గుండెనొప్పి, గుండెసంబంధిత వ్యాధులతో మృత్యువుకు చేరువవుతారంటున్నారు. సుమారు ఆరులక్షలమంది డ్రింకింగ్ హ్యాబిట్స్ మీదవీరు అధ్యయనం చేశారు. మద్యానికి మితంగా తీసుకుంటే గుండె ఆరోగ్యానికి మంచిదే అయినా దీర్ఘకాలంలో అదేవిషంగా మారే ప్రమాదముందని వారు హెచ్చరిస్తున్నారు. రోజుకి వందగ్రాముల స్వచ్ఛ ఆల్కహాల్‌ను వారంలో ఐదురోజుల పాటు తీసుకుంటే పెద్దగా ప్రమాదముండదనీ, అదే వారంలో పదిసార్లు మద్యం తాగేవారి ఆయుష్షు రెండు సంవత్సరాలు తగ్గిపోతుందనీ, అదే పద్దెనిమిది సార్లు తాగేవారి జీవితకాలం ఐదు సంవత్సరాలు తగ్గిపోతుదనీ వారు స్పష్టం చేస్తున్నారు.

## సిగరెట్ పొగతో గుండెకు చేటు



ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరం. ఎక్కువగా సిగరెట్లు తాగడం, పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల ఊపిరితిత్తులు త్వరగా పాడవుతాయి.. రక్తపోటు వచ్చే అవకాశమూ ఉంది. అయితే పొగతాగడం వల్ల గుండెకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో తేలింది. 55 ఏళ్లు పైబడిన వారిలో హృదయ స్పందనల రేటు సాధారణం కంటే 37శాతం ఎక్కువైనట్లు తమ పరిశోధనలో గుర్తించినట్లు తెలిపారు.

# ఆధునిక చికిత్సలతో రుమటాయిడ్ ఆర్థరైటిస్ దూరం



రుమటాయిడ్ ఆర్థరైటిస్ జీవితాన్ని నరకప్రాయం చేస్తుంది. ఈ సమస్యకు చికిత్స లేదనే అపోహ చాలా మందిలో ఉంటుంది. అందుకే పెయిన్ కిల్లర్స్ వేసుకుంటూ కాలం వెళ్లదీస్తుంటారు. సమస్య బాగా ముదిరిన తరువాత, కీళ్లు బాగా దెబ్బతిన్న దశలో డాక్టర్ దగ్గరకు పరుగెత్తుతారు. నిజానికి రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే సులభంగా బయటపడే అవకాశం ఉంటుందని అంటున్నారు రుమటాలజిస్ట్ డాక్టర్ ధీరజ్.

యుక్తవయస్సులో ఉన్న వారు, వయసు పైబడిన వారు అనే తేడా లేకుండా అందరినీ బాధిస్తోన్న సమస్య ఆర్థరైటిస్. అందులో ముఖ్యమైనది రుమటాయిడ్ ఆర్థరైటిస్. ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే ఎముకలకు నష్టం జరగకుండా, ఇతర సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అనేక పరిశోధనల ఫలితంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్‌కు కొత్త మందులు అందుబాటులో వచ్చాయి. ఈ మందులతో కీళ్లు దెబ్బతినకుండా కాపాడే అవకాశం ఉంది. ప్రాథమిక దశలో గుర్తించడం, చికిత్స త్వరగా ఆరంభించడం, క్రమంతప్పకుండా మందులు వాడటం, వైద్యుల సలహా తీసుకోవడం, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం, ఫిజియోథెరపీ, వ్యాయామం చేయడం వంటివి రుమటాయిడ్ ఆర్థరైటిస్ నివారణలో చక్కగా ఉపయోగపడతాయి.

వ్యాధిని గుర్తించండిలా....

బిగుసుకుపోవడం : ఉదయాన నిద్ర లేవగానే అరగంట పాటు కీళ్లు బిగుసుకుపోయినట్లుగా ఉండటం జరుగుతుంది.

వాపు : కీళ్లల్లో ముఖ్యంగా చేతి కీళ్లలో వాపులు వస్తుంటాయి.

నొప్పి : కరచాలనం చేసినా, చేతిని ముట్టుకున్నా విపరీతమైన నొప్పి ఉంటుంది.

ఎవరిని కలవాలి?

రుమటాలజిస్ట్‌ను కలవడం ద్వారా సరియైన వ్యాధి నిర్ధారణ జరుగుతుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌కు ఏ విధమైన చికిత్స అందించాలనే విషయంలో రుమటాలజిస్ట్‌కు నైపుణ్యం ఉంటుంది. రుమటాలజిస్ట్ ఒక ఫిజీషియన్‌గా కీళ్ల నొప్పులపైనే దృష్టి పెట్టడం కాకుండా లింఫ్‌గ్రం?థుల్లో వాపు, గుండె, ఊపిరితిత్తుల పైపొరలో వాపు, వాస్క్యులైటిక్ న్యూరోపతి, వాస్క్యులైటిక్ అల్సర్, ప్లీహం(స్ప్లీన్) పెద్దది కావడం వంటి ఇతర సమస్యలను పరిశీలిస్తారు. గుండె జబ్బులు వచ్చే అవకాశాలను అంచనా వేస్తారు. గుండె జబ్బులు, ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యలు, ఆర్థరైటిస్ మూలంగా పురుషుల్లో ఏడేళ్లు, స్త్రీలలో మూడేళ్ల జీవితకాలం తగ్గిపోతోంది. అందుకే నిర్లక్ష్యం చేయకుండా కీళ్ల నొప్పులు బాధిస్తున్నట్లయితే రుమటాలజిస్ట్‌ను కలవాలి.

డాక్టర్‌ను కలిసిన తరువాత...

అవసరమైన పరీక్షలు చేసి, లక్షణాలు పరిశీలించిన తరువాత వైద్యులు తగిన మందులు సూచిస్తారు. అయితే మందులు తీసుకోవడంతో పాటు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. అప్పుడే వ్యాధి త్వరగా తగ్గడానికి అవకాశం ఉంటుంది.

మందులు వేసుకోవడం : కీళ్లు దెబ్బతినకుండా ఉండాలంటే వీలైనంత త్వరగా మందులు వాడటం మొదలుపెట్టాలి. మందులు వాడటం వల్ల సైడ్‌ఎఫెక్ట్స్ వస్తాయని భావిస్తుంటారు. కానీ రుమటాలజిస్ట్ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకునే మందులు రాయడం జరుగుతుంది. కాబట్టి మందులు వేసుకోవడం మరవద్దు. నొప్పులు తగ్గాయని మందులు ఆపితే : మందులు వేసుకోవడం ప్రారంభించిన తరువాత కొద్ది రోజుల్లోనే నొప్పులు, వాపులు తగ్గుతాయి. మంచి రిలీఫ్ వస్తుంది. దాంతో ఇక మందులు అవసరం లేదని ఆపేస్తుంటారు. కానీ అది చాలా పొరపాటు. మందులు ఆపేయడం వల్ల తిరిగి వాపు, నొప్పి ప్రారంభమవుతుంది. ఆ తరువాత తగ్గడం చాలా కష్టమవుతుంది.

సొంత వైద్యం పనికి రాదు : ఒకసారి వైద్యుల దగ్గరకు వెళ్లి అవే మందులను దీర్ఘకాలం వాడటం వల్ల ప్రయోజనం ఉండదు. ఎందుకంటే వ్యాధి తీవ్రతను బట్టి మందులు వేసుకోవాల్సి ఉంటుంది. అందుకే వ్యాధి తీవ్రతను అంచనా వేయడం, మందులకు రెస్పాన్స్ వస్తున్న తీరు, మందుల వల్ల కలుగుతున్న దుష్ప్రభావాలు వంటివి డాక్టర్ పరిశీలించి మందులను సూచించడం జరుగుతుంది. కాబట్టి సొంత వైద్యం పక్కన బెట్టి క్రమం తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.

శారీరక వ్యాయామం తప్పనిసరి : సంపూర్ణ ఆరోగ్యానికి శారీరక వ్యాయామం బాగా ఉపయోగపడుతుంది. వ్యాయామం వల్ల కీళ్లలో ఫ్లెక్సిబులిటీ వస్తుంది. బిగుసుకుపోవడం తగ్గిపోతుంది.

స్మోకింగ్‌కు స్వస్తి చెప్పండి : పొగతాగే అలవాటు ఉంటే మానేయడం, నోరు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గిపోతుంది.

డైట్ : రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వారు ఆహార నియమాలు పాటించాలని లేదు. అయితే వారంలో రెండు రోజులు చేపలు తీసుకోవడం వల్ల కార్డియాక్ రిస్క్ తగ్గుతుందని పరిశోధనల్లో తేలింది. చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌ఉంటాయి. చేపలు ఇష్టం లేకపోతే వాల్‌నట్స్, సోయాబీన్స్ తీసుకోవచ్చు.

# ఆర్థరైటిస్‌తో అన్నీ సమస్యలే...

ప్రస్తుతం మన దేశంలో 15 కోట్లకు పైగా ప్రజలు ఆర్థరైటిసతో బాధపడుతున్నారు. ఒకప్పుడైతే 60 ఏళ్లు దాటాకే ఈ కీళ్లనొప్పుల సమస్యలు ఉండేవి. ఇప్పుడవి 30 ఏళ్ల నుంచే మొదలవుతున్నాయి. కాకపోతే ముందు నుంచే కొద్ది పాటి జాగ్రత్తల్ని తీసుకుంటే సమస్యను తగ్గించుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు..

ఏ భవంతిలోకి వెళితే ఏమిటి? ఆర్థరైటిస్ సమస్య ఉన్నవారికి మెట్లు కనబడితే చాలు కీళ్లు తెగిపడుతున్నట్లే అనిపిస్తుంది. ఆ క్రమంలో పిక్కలు తొడలు బిగదీసుకుపోతున్న భావన కలుగుతుంది.. కొద్ది రోజుల్లో కీళ్లల్లో ముఖ్యంగా తొంటి భాగంలో సూదులు గుచ్చినట్లు నొప్పి అనిపిస్తుంది. యుక్త వయస్కుల్లో చాలా మంది ఇంకా నాది చిన్న వయసే కదా ఈ కీళ్లనొప్పులు ఎందుకొస్తాయిలే అనుకుంటారు. అలా ఆ విషయమై నిర్లక్ష్యం వహిస్తారు. దీనివల్ల నేడు దేశంలోని కోట్లాది మంది కీళ్ల సమస్యలు విషమస్థితికి చేరుతున్నాయి. జీవితకాలం బాగా పెరిగిపోతున్న ఈ స్థితిలో చిన్న వయసులోనే కీళ్ల సమస్యలు మొదలైతే, ప్రతి కదలికలోనూ నరకమే కనిపిస్తుంది.

రెండేసి బాధ్యతలు

కీళ్లు ఏకకాలంలో పరస్పర విరుద్ధమైన రెండేసి బాధ్యత ల్ని నిర్వహించాల్సి ఉంటుంది. కీళ్లు అతి మృదువుగా ఉంటూ, సులువైన కదలికలకు అనువుగా ఉండాలి. అదే శరీరం బరువునంతా మోస్తూ స్థిరంగా కూడా ఉండాలి. కాకపోతే కీళ్ల మధ్య కీళ్లు సులువుగా కదిలేందుకు వీలయ్యే షాక్ ఆబ్‌సార్బర్స్ అంటే కార్టిలేజ్ ఉంటుంది. కీళ్ల మధ్య కొన్ని ద్రవాలు ఉత్పన్నం కావడం వల్ల కీళ్లు కదలికలో ఒరిపిడి ఏదీ జరగకుండా ఒక జిగట పదార్థం అందులో ఉంటుంది. అయితే, ఎముకల్లా కార్టిలేజ్‌లో రక్తనాళాలు గానీ, నరాలుగానీ ఏమీ ఉండవు. ఈ కారణంగా ఎప్పుడైనా కార్టిలేజ్ దెబ్బ తిన్నప్పుడు నొప్పి అనిపించదు. అలాగే దెబ్బ తిన్న కార్టిలేజ్ తిరిగి తనను తాను చక్కబరుచుకునే స్థితి కూడా ఉండదు. చాలా సార్లు కార్టిలేజ్ 40 నుంచి 50 శాతం వరకు దెబ్బ తినే దాకా ఏమీ అనిపించదు. సమస్య 60 శాతం దాకా చేరాకే నొప్పి తెలుస్తుంది. కాకపోతే ఆ నొప్పి తెలిసే నాటికి పరిస్థితి బాగా విషమించి ఉంటుంది.

ఆస్టియోఫైట్స్‌తో చిక్కు

సహజంగానే మనం వేసే ప్రతి అడుగులోనూ మన శరీరం బరువుకు మూడు రెట్లు కీళ్ల మీద, తొంటి భాగాల్లోనూ ఒత్తిడి పడుతుంది. ఈ ఒత్తిడి వల్ల కార్టిలేజ్ లోని నీరు ఎముకల మ?ధ్యలోకి వెళుతుంది. ఒకసారి ఒత్తిడి తొలగిపోతే కార్టిలేజ్‌లోని నీరు తిరిగి కార్టిలేజ్‌లోకి వెళుతుంది.చాలాసార్లు 40 నుంచి 55 ఏళ్ల లోపు వారిలో కాండ్రోసైట్ కణజాలం ఉత్పత్తులు తగ్గుతాయి.

దీనివల్ల దెబ్బతిన్న కార్టిలేజ్ తిరిగి చక్కబడటానికి చాలా ఎక్కువ కాలం పడుతుంది. ఆరోగ్యవంతమైన కార్టిలేజ్ చక్కబడటానికి దోహదం చేసే ప్రొటీన్ల ఉత్పత్తి తగ్గడంతో కొన్ని రకాల ఎంజైములు పెరిగిపోయి కార్టిలేజ్ మరింత దెబ్బ తినే పరిస్థితి ఏర్పడుతుంది. కార్టిలేజ్ కణాల ఉత్పత్తి తగ్గే సరికి దాని పెరుగుదల వేగం తగ్గిపోతుంది. ఆర్థరైటిక్ సమస్య తీవ్రమవుతున్న క్రమంలో కీళ్లల్లో అసహజమైన పెరుగుదల మొదలవుతుంది. శరీరంలోని వ్యాధి నిరోధక వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. సినోవియల్ ఫ్లూయిడ్‌లోని తెల్ల రక్త కణాలు కీళ్లల్లోకి ప్రవేశించడంతో ఆస్టియోఫైట్స్ అనే హానికారక బొడిపెలు పెరగనారంభిస్తాయి. ఇవి కీళ్లకదలికల నడుమ రాపిడికి కారణమై కీళ్లనొప్పిని తీవ్రతరం చేస్తాయి. ఒక దశలో నడవడం మరీ కష్టమవుతుంది.

నివారించలేమా?

ఆస్టియో ఆర్థరైటిస్ నుంచి పూర్తిగా బయటపడే అవకాశాలు లేకపోవచ్చు. కాకపోతే కార్టిలేజ్‌ను గరిష్టంగా ఆరోగ్యంగా చూసుకునే అవకాశం ఉంటుంది.

ఎల్లవేళలా కీళ్లు సలువుగా కదిలేలా చూసుకోవాలి. వారికి తీవ్రస్థాయి ఒత్తిడి కీళ్లమీద, తొంటి మీద పడకుండా చూసుకోవాలి. మీ శరీరం ఏం చెబుతోందో ముందు గమనించండి.

విటమిన్-సి, డి లు తగ్గిపోవడం కూడా ఆర్థరైటిస్ పెరగడానికి కారణమవుతూ ఉంటుంది. మద్యం తీసుకునే అలవాటు ఉంటే అతి తక్కువ మోతాదులోనే తీసుకోవాలి.

కీళ్ల మీద భారం పడకుండా , తక్కువ మోతాదు బరువులను మాత్రమే మోయాలి. కీళ్ల సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే కండరాలను బలోపేతం చేయడం తప్పనిసరి.

భంగిమల మార్పు ఈ రోజుల్లో అతి ముఖ్యమైనది. ఉద్యోగ వ్యాపారాలు చేసే వారు ఎక్కువ గంటలు కూర్చునే ఉంటారు. అందువల్ల ప్రతి గంటకు ఒకసారైనా శరీరం అప్పటిదాకా ఉన్న భంగిమకన్నా భిన్నంగా ఉండేలా చూడాలి.

ఎముకల దారుఢ్యం కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆకు కూరలు తప్పనిసరి తీసుకోవాలి.

## అరిగిన డిస్కులకు ఆయుర్వేదమే శరణ్యం

వెన్నునొప్పి మౌలికంగా ధాతుక్షయంతో ఏర్పడిన సమస్య. పెయిన్ కిల్లర్స్ ఇచ్చి ఆ నొప్పిని ఎన్నాళ్లని కప్పిపుచ్చుతారు. సర్జరీ చేసి ఏం సాధిస్తారు? మొత్తంగా వెన్నుముకను పరిపుష్ఠం చేయకపోతే, ఒక్కొక్క డిస్కూ అరిగి, ఒరిగిపోవడం తప్ప ఫలితమేమీ ఉండదు. ఏళ్ల తరబడి కొనసాగే వెన్నునొప్పి వల్ల వృత్తి సామర్థ్యాన్నే కాదు సహజమైన జీవశక్తినే కోల్పోతారు. అందులో భాగంగానే ఒక దశలో లైంగిక శక్తి కూడా అడుగంటిపోతుంది. ఇదంతా మొత్తంగా వెన్నెముకను బలోపేతం చేయకపోవడం వల్ల ఏర్పడిన దుర్దశ. ఆయుర్వేద వైద్యవిధానం ఇందుకు పూర్తిగా భిన్నమైనది. సప్తధాతువుల్నే కాకుండా మొత్తంగా వెన్ను వ్యవస్థనే శక్తివంతం చేసి వెన్నునొప్పి నుంచి సంపూర్ణ విముక్తిని కలిగిస్తుంది అంటున్నారు ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ వర్ధన్.

చెద లు పట్టిన మూలస్థంభంలా వెన్నెముక తయారైతే, మనిషికింక బతుకేముంటుంది? బతుకు, భవిష్యత్తుల మాటెందుకు గానీ, అసలు కదల్లేని స్థితి ఏర్పడుతుంది కదా! నొప్పిని భరించలేక కొందరు అదేపనిగా పెయిన్ కిల్లర్సు వేసుకుంటారు. ఇవి నొప్పి తెలియకుండా ఆ భాగాన్ని మొద్దుబరుస్తాయే తప్ప నొప్పిని తీసేయవు. పైగా వీటిని ఎక్కువకాలం అలా వాడుతూ ఉండిపోతే, పలురకాల జీర్ణాశయ సమస్యలు వస్తాయి. వాటిలో ముఖ్యంగా కడుపునొప్పి నుంచి అల్సర్‌దాకా, ఐబిఎస్ నుంచి రక్తస్రావం దాకా ఏమైనా రావచ్చు. కొందరిలో ఇవి మలబద్ధకాన్నీ, వాంతీ, వికార భావాల్నీ కలిగిస్తాయి. మగతనూ, మజ్జుతనాన్నీ నింపుతాయి. మరీ ఎక్కువ కాలం వాడితే ఇవి గుండె రక్తనాళాలనూ దెబ్బ తీయవచ్చు. రక్తం గడ్డకట్టుకుపోయేలా చేసి పక్షవాతానికి కూడా దారితీయవచ్చు. కొంతకాలం దాకా పెయిన్‌కిల్లర్స్‌ను అలా కొనసాగిస్తూ పోతే, ఒకదశలో వాటికి బానిసైపోయి రోజూ వేసుకుంటే తప్ప నిద్రపట్టని పరిస్థితి ఏర్పడుతుంది. కేవలం కొద్ది పాటి ఉపశమనాన్ని ఇచ్చే పెయిన్ కిల్లర్స్ శరీరాన్ని ఇన్నిన్ని దుష్పరిణామాల పాలు చేస్తాయి. స్టెరాయిడల్ షాట్స్ తీసుకున్న వారికి కూడా రెండు నుంచి ఆరునెలలే ఉపశమనంగా ఉంటుంది. నిజానికి మొత్తం జీవితకాలంలో రెండు, మూడు సార్లకు మించి వాటిని తీసుకోవడానికి వీలేలేదు. ఈ సైరాయిడ్స్ దుష్ప్రభావాల్లో కొన్ని స్వల్ప కాలికంగా ఉండిపోతే, మరికొన్ని దీర్ఘకాలికంగా ఉంటాయి. స్వల్పకాలికమైన వాటిలో ఇన్‌ఫెక్షన్లు లోనికి ప్రవేశించవచ్చు. అక్కడున్న కండరాలు, టెండాన్లు, లిగమెంట్లు దెబ్బతినిపోవచ్చు. దీర్ఘకాలిక దుష్ప్రభావాల్లో స్టెరాయిడ్స్ వల్ల శరీరం బరువు పెరుగుతుంది. వీటితో పాటే రక్తపోటు, షుగర్ నిలువలు కూడా పెరిగిపోయే ప్రమాదం ఉంది. స్టెరాయిడ్స్ వల్ల వ్యాధినిరోధక శక్తి కూడా తగ్గిపోయి శరీరం ఇన్‌ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉంది. ఒకదాని తరువాత ఒకటిగా నిరంతరం శరీరం రోగగ్రస్తమయ్యే స్థితి ఏర్పడుతుంది.

సర్జరీతో ఏమవుతుంది?

ప్రపంచ ఆరోగ్య సంస్థే స్వయంగా చెప్పినట్లు, వెన్నునొప్పి బాధితుల్లో కేవలం 5 శాతం మందికే అంటే మలమూత్రాలు ఆగిపోయిన దశలో సర్జరీ అవసరమవుతుంది. మిగతా 95 మందికి సర్జరీ అవసరం లేదు. సర్జరీ కోసం డబ్బు భారీమొత్తమే ఖర్చవుతుంది. అయితే అంత ఖర్చు చేసి సర్జరీ చేయించుకుని కూడా ఆ తరువాత ఎంతో భారీ నొప్పిని భరించాల్సి వస్తోంది.డిస్కులన్నీ అరిగి అరిగి శిథిలావస్తకు చేరడమే ఇందుకు కారణం. వాస్తవానికి సర్జరీ లేకుండానే ఈ 95 శాతం వెన్నునొప్పి సమస్యలను నయం చేసే అవకాశాలు ఉన్నాయి. వెన్నునొప్పి కారణంగా సర్జరీ చేయించుకున్న వారినీ, చేయించుకోని వారినీ పరిశీలిస్తే ఓ ఐదేళ్ల తరువాత ఇద్దరిలోనూ నొప్పి పరిస్థితీ ఒకేలా ఉందని శాస్త్రీయ అధ్యయనాల్లోనే స్పష్టమయ్యింది.

ఆయుర్వేద విశేషం

వెన్ను చికిత్సల్లో చాలా వరకు సమస్య మూలాల్ని తెలుసుకుని చేసినవి కావు. పెయిన్ కిల్లర్స్ అయినా, స్టెరాయిడల్ షాట్స్ అయినా, చివరికి సర్జరీ అయినా ఎంతసేపూ బయటికి కనిపించే లక్షణాల్ని దృష్టిలో ఉంచుకుని చేసినవే. అందుకే అవి తాత్కాలిక ఉపవమనాన్నే ఇస్తున్నాయి. పైగా డిస్కులో సమస్యఉంది కాబట్టి ఆ డిస్కును మార్చేస్తే సరిపోతుందనుకుంటే అంతకన్నా పెద్ద పొరపాటు మరొకటి ఉండదు. అందుకే ఆ డిస్కు దెబ్బతినడానికి దారి తీసిన మొత్తం కారణాల్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఆయుర్వేదం మేరు చికిత్సకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. మేరుచికిత్స వెన్నునిర్మాణాన్నీ చక్కబరుస్తుంది. అదే క్రమంలో కడుపులోకి ఇచ్చే కొన్ని ఔషధాలు మొత్తం వెన్ను వ్యవస్థనే నిలబెడతాయి. ఎవరికైనా వెన్ను సమస్యలు మొదలయ్యాయీ అంటే అస్థిధాతువులో లోపం ఏర్పడిందని అర్థం. అస్థిధాతువు అనేది దానికదిగా విడిగా ఏర్పడిన నిర్మాణం కాదు. రసధాతువు, రక్తధాతువు, మాంసధాతువ ు ఈ మూడూ శక్తివంతంగా ఉన్నప్పుడే అస్థిధాతువు స్థిరంగా ఉంటుంది. ఆ క్రమంలో లైంగిక శక్తికి మూలమైన శుక్రధాతువూ బలపడుతుంది. ఆయుర్వేద వైద్యంతో వెన్ను, సయాటికా సమస్యలు తొలగిపోవడానికి సప్తధాతువుల్నీ శక్తివంతంగా మార్చడమే కారణం. అనుబంధ వ్యవస్థల్ని చక్కదిద్దే మూల వైద్యం చేయనిదే ఏ వ్యాధినుంచైనా ముక్తి లభించదు. వెన్నునొప్పి చికిత్సలో అది మరీ ముఖ్యం. వెన్నునొప్పికి ఒకవేళ అప్పటికే సర్జరీ జరిగి ఉంటే, వారు కూడా ఆయుర్వేద చికిత్సలు తీసుకుంటే మరోసారి ఆ సమస్య తలెత్తకుండా ఉంటుంది.

# ఆధునిక సర్జరీలతో వెన్నుకు దన్ను

వెన్నెముకకు సంబంధించిన వ్యాధి అంటే ఒకప్పుడు ప్రాణభయంతో గిలగిలలాడే పరిస్థితి. సాంప్రదాయక సర్జరీలు చేయించుకుంటే వారాల తరబడి ఆసుపత్రిలో ఉండాల్సి రావడం, శరీరంపైన పొడవైన గాటు పడడం, దీంతో నొప్పి ఎక్కువ రోజులు ఉండడం వంటివి జరిగేవి. 'మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీ' వల్ల ఈ సమస్యలన్నీ దూరమైపోయాయని, అతి చిన్న గాటుతో ఎండోస్కోపి విధానంలో జరిగే ఈ వెన్ను సర్జరీల సురక్షితమైనవి అంటున్నారు ప్రముఖ స్పైన్ సర్జన్ డాక్టర్ జిపివి సుబ్బయ్య. వెన్నుకు సంబంధించిన అత్యంత అధునాతన సర్జరీగా మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీ(ఎంఐఎస్ఎస్) ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. అతి చిన్న గాటుతో సర్జరీ చేయడం, తక్కువ కాలం ఆసుపత్రిలో ఉండడం, సర్జరీ అనంతరం ఎటువంటి దుష్ప్రభావాలు ఉండకపోవడం వంటి ఎన్నో ప్రయోజనాలు లభ్యమవుతున్న ఈ సర్జరీ ఇప్పుడు అత్యంత ప్రజాదరణ పొందిన సర్జరీగా చెప్పవచ్చు. వెన్నెముకకు సంబంధించిన అన్ని సమస్యలను ఈ సర్జరీ ద్వారా సులభంగా నయం చేయవచ్చు.

అత్యంత సురక్షితమైన సర్జరీ

మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీ అత్యంత సురక్షకితమైనది. ఈ సర్జరీని చాలా చిన్న గాటుతో చేస్తారు. పేషెంట్ చాలా శీఘ్రంగా కోలుకోవడం జరుగుతుంది. సర్జరీ తర్వాత ఎటువంటి దుష్ప్రభావాలు తలెత్తవు.

సూక్ష్మమైన ఒక చిన్న రంధ్రాన్ని వీపు కండరాల ద్వారా వెన్నెముక వరకు వేయడం జరుగుతుంది. దీని వల్ల కణజాలానికి ఎక్కువ నష్టం జరగదు. అదే సాంప్రదాయక సర్జరీలో కణజాలానికి చాలా నష్టం జరుగుతుంది.

సాంప్రదాయక సర్జరీలో వీపు భాగాన ఒక పెద్ద కోతను వేస్తారు. అదే ఎంఐఎస్ఎస్‌లో ఒకటి, లేదా రెండు చిన్న గాట్లులు వేస్తారు. అవి ఒక అంగుళం కన్నా తక్కువే ఉంటాయి.

సర్జరీ ఎలా చేస్తారు?

మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీని 'కీ హోల్ సర్జరీ'గా కూడా వ్యవహరిస్తారు. ఈ సర్జరీలో ఒక సూక్ష్మమైన టెలిస్కోప్(ఎండోస్కోప్ అంటారు)ను చిన్ని గాట్ల ద్వారా వెన్నెముక వద్దకు పంపిస్తారు. ఈ ఎండోస్కోప్‌నకు ఒక చిన్న వీడియో కెమెరాను జతచేస్తారు. దీని వల్ల పేషెంట్ శరీరంలోపలి భాగాన్ని ఆపరేషన్ రూమ్‌లోని టెలివిజన్ తెరల మీద చూడవచ్చు. నడుము బాగంలో అదనంగా అర అంగుళం పరిమాణంలో ఒకటి, రెండు రంధ్రాలను వేసి వాటి ద్వారా సర్జికల్ పరికరాలను శరీరంలోపలకు పంపిస్తారు. ఈ రంధ్రాలపై సర్జికల్ టేపులు వేయడం వల్ల ఏర్పడిన మచ్చలు కొద్ది నెలల్లోనే శరీరంపైన మాయమవుతాయి.

ప్రయోజనాలు

మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీ ద్వారా వెన్నెముకకు సంబంధించిన సమస్యను శీఘ్రంగా, నిర్దిష్టంగా గుర్తించవచ్చు. సర్జరీ తర్వాత హాస్పిటల్‌లో తక్కువ రోజులు ఉండడం, త్వరగా కోలుకోవడం జరుగుతుంది. సర్జరీ కారణంగా కణజాలానికి నష్టం తక్కువ స్థాయిలో ఉంటుంది. దీని వల్ల నొప్పి కూడా తక్కువగా ఉంటుంది.

సర్జరీ తర్వాత ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశాలు తక్కువ. శరీరంపై గాటు సూక్ష్మంగా ఉంటుంది. దీని వల్ల త్వరగా గాయం మాని మచ్చ కూడా కనిపించకుండా ఉంటుంది.

సర్జరీ ద్వారా ఏర్పడే రక్తహీనత ఉండదు. దీంతో బలహీనపడే అవకాశం రాదు.

ఈ సర్జరీ తర్వాత మరుసటి రోజే హాస్పిటల్ నుంచి డిస్చార్జ్ కావచ్చు. అయితే కొన్ని కీలక సర్జరీల విషయంలో మాత్రం మూడు, నాలుగు రోజులు హాస్పిటల్‌లో ఉండాల్సి ఉంటుంది. ఐదు నుంచి పది రోజుల్లో పేషెంట్ విధులకు హాజరుకావచ్చు.

ఎవరికి ఈ సర్జరీలు అవసరం?

డిస్కులు జారడం లేదా పక్కకు జరిగినప్పుడు.



డిస్కులు అరిగిపోవడం, గాయపడడం లేదా స్పాండిలోలిస్తసిస్(ఒక వెన్నెముక మీద మీద మరో వెన్నెముక వాలడం) ఏర్పడినప్పుడు.

స్కోలియోసిస్ అంటే డిస్కుల లోపాలను సరిచేసినప్పుడు.

పక్కకు జరిగిన డిస్కులను తొలగించినప్పుడు.

అందరికీ ఈ సర్జరీ చేయవచ్చా?

మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీని పేషెంట్స్ అందరికీ చేయవలసిన అవసరం ఉండదు. ప్రతి పేషెంట్‌ను వ్యక్తిగతంగా పరీక్షించిన తర్వాత అవసరాన్ని బట్టి ఈ సర్జరీ చేయాల్సి ఉంటుంది.



## నయన్ తో ఏ గొడవల్లేవ్.. ఇదిగో ప్రూఫ్!



ఏదైనా సినిమాలో ఇద్దరు భామలు నటిస్తున్నారు అంటే ఆ ఇద్దరికీ మధ్య ఈగో సమస్యలపై సర్వత్రా ఆసక్తికర చర్చ సాగుతుంటుంది. అదే కోవలో విఘ్నేష్ శివన్ దర్శకత్వంలోని కాతువాకుల రేండు కాదల్ పైనా ఇటీవల చర్చ సాగింది. ఈ చిత్రం చాలా కాలం క్రితం ప్రారంభమైనా అంతకంతకు ఆలస్యమవుతోంది. అందుకు కారణం ఇందులో కథానాయికలుగా నటిస్తున్న నయనతార .. సమంత మధ్య ఈగో సమస్యలేనని ఇటీవల ప్రచారమైంది. నయన్ పాత్రకు ఉన్నంత స్కోప్ సామ్ పాత్రకు లేకపోవడంతో అలిగిన సమంత ఇందులో నటించడం లేదని కూడా ప్రచారమైపోయింది. అయితే ఇవేవీ నిజాలు కావని నిరూపిస్తూ తాజాగా సమంత రామోజీ ఫిలింసిటీలో చిత్రీకరణకు హాజరుకానున్నారు. తాజా సమాచారం ప్రకారం.. షూట్ తేదీలు ఖరారయ్యాయి. సమంత ఈ నెల 14 నుండి హైదరాబాద్ రామోజీ ఫిలింసిటీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెట్ లో చిత్రీకరణలో చేరనున్నారు. ఇందులో సేతుపతి కథానాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా సెట్స్ లో జాయినయ్యేందుకు సామ్ సిద్ధమవుతున్నారు కాబట్టి నయన్ తో ఈగో సమస్య ఏదీ లేదని తేలిపోయనట్టే. శర్వానంద్ సరసన 'జాను'లో నటించిన తర్వాత సమంత ఇప్పటి వరకు వేరొక సినిమాలో నటించిందేమీ లేదు. ఇన్నాళ్లుగా కెమెరాను ఎదుర్కోలేదు. అయితే గత కొన్ని వారాలుగా సామ్ తన టాక్ షో సామ్ జామ్ కోసం చురుకుగా షూటింగ్ చేస్తున్నారు. తదుపరి ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 రిలీజ్ ప్రచారానికి సామ్ సిద్ధం కావాల్సి ఉంటుందట.

## రష్మిక వర్సెస్ అలియా.. బద్ధ విరోధులయ్యారు




ఒకే రకమైన ఆలోచనలు కలిగి ఉండే వారు ఒకరికొకరు ఎదురు పడితే ..? ఆ ఇద్దరి మధ్యా పోటీ తప్పదు. ఎందులో అయినా వైరం తప్పనిసరి. ఇదిగో ఇక్కడ ఫ్యాషన్ ఫేసాఫ్ విషయంలో ఆ ఇద్దరి మధ్యా ఒకే ఆలోచన అగ్గి రాజేస్తోంది. ఎంపికల విషయంలో ఇద్దరూ సేమ్ టు సేమ్ కావడతో పోటీ పరాకాష్టకు చేరుకుంటోంది. ఈ రోజుల్లో అందాల కథానాయికల నడుమ ఫ్యాషన్ ఫేస్-ఆఫ్స్ సర్వసాధారణం. ఈ జాబితాలో నవతరం నాయికలు రష్మిక మందన .. అలియా భట్ ఉన్నారు. ఎస్.ఎస్.రాజమౌళి ఆర్.ఆర్.ఆర్ లో రామ్ చరణ్ సరసన కనిపించనున్న అలియాతో రష్మిక మందన పోలిక సర్వత్రా చర్చనీయాంశమైంది. రష్మిక సౌత్ బ్యూటీనే అయినా ఉత్తరాది సోయగం ఆలియాతో పోటీపడడం విశేషం. సదరు యంగ్ బ్యూటీస్ వేర్వేరు సందర్భాల్లో ఒకే దుస్తులు ధరించి కనిపించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. రష్మిక అలియా కూడా ఒకే ఫ్యాషన్ రుచిని కలిగి ఉంటారని ప్రూవ్ అయ్యింది. రష్మిక మండన్న ఇటీవల జిమ్మెర్మాన్ బ్రాండ్ దుస్తులు ధరించి ఆ ఫోటోని అభిమానులతో పంచుకున్నారు. బెల్ స్లీవ్స్ తో కూడిన ఫ్లోరిష్ దుస్తు లను ధరించిన అనేక మంది నాయి కల్లో ఒక భామగా రికార్డుల కెక్కింది. రష్మిక ఓపెన్ హెయిర్.. మినిమల్ మేకప్ స్ట్రాప్ హీల్స్ తో తన లుక్ పరంగా స్టైల్ ని ఎలివేట్ చేసింది. అలియా భట్ 2018లో ఇదే తరహా దుస్తులు ధరించి కనిపించింది. ఈ బ్యూటీ అందులో సూపర్ క్యూట్ గా కనిపించింది. తన బెస్ట్ ఫ్రెండ్ పుట్టిన రోజు కోసం.. ఆలియా జిమ్మెర్మాన్ పాస్టెల్ పూల లేస్ దుస్తులను ఎంచుకుంది. ఇలా బెల్ స్లీవ్స్ లోతైన నెక్ లైన్ ఉన్నాయి. అలియా స్ట్రాప్ హీల్స్.. సింపుల్ మేకప్ .. క్రాస్ బాడీ స్లింగ్ స్టైల్ తో సింపుల్ గా కనిపిస్తోంది. ఆ ఇద్దరిలో ఎవరు బెస్ట్ ఫ్యాషనిస్టా? అన్నదానికి అభిమానులే సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. రష్మిక తదుపరి బన్ని సరసన పుష్ప చిత్రంలో నటిస్తోంది. ఆలియా వరసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

## డ్రగ్స్ కేసులో రకుల్ ప్రీత్‌కి అనుకూలంగా తీర్పు..!



బాలీవుడ్ లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ వ్యవహారంలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో విచారించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కేసులో అరెస్ట్ కాబడిన రియా చక్రవర్తితో రకుల్ జరిపిన వాట్సాప్ చాటింగ్ గురించి ఎన్సీబీ ఆమెను ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించి జాతీయ మీడియాలో అనేక కథనాలు ప్రసారం అయ్యాయి. అయితే తనకు వ్యతిరేకంగా మీడియా కథనాలు ప్రచారం చేయడాన్ని రకుల్ ఢిల్లీ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఎన్సీబీ విచారణ పూర్తయ్యేంతవరకు తన పేరును ఈ కేసులో ప్రస్తావించకుండా ఎలక్ట్రానిక్ – ప్రింట్ – వెబ్ మీడియాను నియంత్రించాలని కోరింది. అయితే పీసీఐ మరియు ఎన్బీఏ నుంచి ఎలాంటి మార్గదర్శకాలు బయటకు రాకపోవడంతో రకుల్ మరోసారి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తనపై ఇష్టారాజ్యంగా మీడియాలో కథనాలు వస్తున్నాయని ఆమె మరోసారి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తాజాగా న్యూస్ బ్రాడ్ కాస్టింగ్ స్టాండర్డ్స్ అథారిటీ రకుల్ ప్రీత్ కు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా రకుల్ ప్రీత్ సింగ్ కు క్షమాపణలు చెబుతూ డిసెంబర్ 17న కథనాన్ని ప్రసారం చేయాలని పలు న్యూస్ ఛానల్స్ కి ఆదేశాలు జారీ చేసింది. తమ మార్గదర్శకాలకు అనుగుణంగా కథనాన్ని ప్రసారం చేసి.. ఆ విషయాన్ని ప్రసారం చేసిన వారం రోజుల్లోగా లిఖిత పూర్వకంగా నివేదించాలని ఎన్బీఎస్ఏ పేర్కొంది. వీటిలో జీ గ్రూప్ కు చెందిన మూడు ఛానెల్స్ తో పాటు టైమ్స్ నౌ – ఇండియా టీవీ – ఆజ్ తక్ – ఇండియా టుడే – న్యూస్ నేషన్ – ఏబీపీ వంటి ప్రధాన వార్తా ఛానెల్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసులో తమ వెబ్ సైట్స్.. ఇతర సోషల్ మీడియా మాధ్యమాల నుంచి రకుల్ ప్రీత్ సింగ్ కు వ్యతిరేకంగా ఇచ్చిన లింక్స్ ని డిలీట్ చేయాలని.. ఈ ఆదేశాల్ని తక్షణం అమలు చేయాలని అథారిటీ ఆదేశించింది. దీంతో రకుల్ కోర్టు మెట్లెక్కి తనకు అనుకూలంగా తీర్పు రాబట్టిందని చెప్పవచ్చు.

## భారతీయుడు 2.. లైకా దిగొచ్చిందా! శంకర్ కి లైన్ క్లియరైనట్టేనా?!




కమల్ హాసన్ బ్యాక్ టు బ్యాక్ రెండు చిత్రాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. శంకర్ దర్శకత్వంలో భారతీయుడు 2.. అలాగే విక్రమ్ పేరుతో వేరొక మూవీ చేస్తున్నారు. అయితే ఇటీవల భారతీయుడు 2 దర్శకనిర్మాతల నడుమ వివాదం గురించి తెలిసినదే. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో విక్రమ్ చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతోంది. అయితే శంకర్ తో ఇండియన్ 2 మొదలయ్యేదెపుడు? అంటే ఇన్నాళ్లు ఈ చిత్రం గురించి ఎటువంటి సమాచారం లేదు. తాజా సమాచారం ప్రకారం.. భారతీయుడు 2 షూటింగ్ జనవరి లో పునః ప్రారంభం కానుంది. కమల్ హాసన్ కూడా జనవరి నుంచి సెట్స్ కి వస్తున్నారు. భారతీయుడు 2తో పాటు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలోని విక్రమ్ మూవీ కోసం కమల్ ఏకకాలంలో షూటింగ్ చేయనున్నట్లు తెలిసింది. విక్రమ్‌ను కమల్ హాసన్ రాజ్ కమల్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. లైకా ప్రొడక్షన్స్ ఇండియన్ 2 చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో కాజల్ అగర్వాల్- రకుల్ ప్రీత్ సింగ్ నాయికలుగా నటిస్తున్నారు. సిద్ధార్థ్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇంతకుముందు ప్రమాదం కారణంగా ముగ్గురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయడంతో ఈ చిత్రం షూటింగ్ ఆగిపోయింది. ప్రమాదం తరవాత చిత్రీకరణ ప్రారంభించగానే కోవిడ్ 19 క్రైసిస్ మొదలైంది. దీంతో షూటింగ్ ఆగిపోయింది. తిరిగి జనవరిలో ప్రారంభించాలన్నది ప్లాన్. దీనిపై మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. మరోవైపు విక్రల్ టీజర్ కమల్ హాసన్ పుట్టినరోజున విడుదలైంది. దీనికి అభిమానుల నుండి మంచి సానుకూల స్పందన వచ్చింది. ఈ చిత్రంలోని మిగిలిన తారాగణం సహా సిబ్బంది వివరాల్ని మేకర్స్ ఇంకా ప్రకటించలేదు. ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్.. తారాగణం సిబ్బంది గురించి మరిన్ని వివరాలు రాబోయే రోజుల్లో తెలుస్తాయని భావిస్తున్నారు. ట్యాలెంటెడ్ అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించనున్నారు.

## నిహారిక.. రెండ్రోజుల్లో ఏకంగా 12 జతలు మార్చారు




కొణిదెల వారమ్మాయి నిహారికను జొన్నలగడ్డ వారబ్బాయి చైతన్య పరిణయమాడారు. రాజస్థాన్ ఉదయ్ పూర్ లో జరిగిన ఈ పెళ్లికి మెగా అల్లు కుటుంబాలు హాజరైన సంగతి తెలిసిందే. టోటల్ మెగా హీరోలంతా ఒకే ఫ్రేమ్ లో సందడి చేయగా.. మెగా అల్లు ఫ్యామిలీ కపుల్స్ ఈ వేడుకకే ప్రత్యేక శోభను తెచ్చారు. చరణ్ – ఉపాజన జంట.. బన్ని- స్నేహారెడ్డి జంటతో పాటు బాబి- నీలిమ జంట.. కళ్యాణ్ దేవ్ – శ్రీజ జంట.. సుశ్మిత-ప్రసాద్ జంట ఈ వేదిక వద్ద ఎంతో సందడి చేశారు. ఇక వీళ్లంతా రకరకాల సాంప్రదాయ దుస్తుల్లో దర్శనమివ్వగా వాటిని డిజైన్ చేయించేందుకు లక్షల్లో ఖర్చు చేశారని తెలుస్తోంది. ప్రతి ఈవెంట్లోనూ ఒక్కో డిజైనర్ లుక్ తో కనిపించి ఆకట్టుకున్నారు. ఇక మెగా డాటర్స్ అంతా డిజైనర్ చీరల్లో వైబ్రేంట్ మోడ్రన్ డ్రెస్సుల్లో కనిపించారు. ఉదయ్ ప్యాలెస్ లో మెగా హీరోలు ధరించిన డ్రెస్సులపైనే అందరి కళ్లు. రకర కాల షేర్వాణీ లు కుర్తా పైజామాల్లో వీరంతా ఎంతో ఆకర్షణీయంగా కనిపించారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్స్ రూపొందించిన ఈ డిజైన్లు ఎంతో ట్రెడిషనల్ లుక్ ని తెచ్చాయి. ముఖ్యంగా బన్ని అయితే అందరికంటే కాస్త లీగానే డ్రెస్ లను డిజైన్ చేయించుకుని తనదైన ప్రత్యేకతను చాటుకునే ప్రయత్నం చేశారు. చరణ్ సింప్లిసిటీతో కూడుకున్న డిజైన్లను ఎంపిక చేసుకోగా వరుణ్ తేజ్.. వైష్ణవ్ తేజ్ లాంటి హీరోలు వైబ్రేంట్ డిజైన్లతో స్టైకింగ్ గా కనిపించారు. అన్నట్టు రెండు రోజుల డెస్టినేషన్ వెడ్డింగ్ లో ఒక్కొక్కరు ఎన్ని జతలు మార్చారు? అన్నది ఆరా తీస్తే.. సుమారు 12 జతలు ఎడాపెడా మార్చేశారని ఫోటో ప్రూఫ్ లు చెబుతున్నాయి. ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ మొదలు సంగీత్.. మెహెందీ.. పసుపు కార్యక్రమం అంటూ ప్రతిచోటా ఓ కొత్త డిజైనర్ లుక్ తో కనిపించేందుకు మెగా హీరోలు తపించారు.

## రానా 'విరాటపర్వం'లో మరో టాలెంటెడ్ హీరోయిన్..!



దగ్గుబాటి రానా – సాయిపల్లవి జంటగా నటిస్తున్న తాజా చిత్రం "విరాటపర్వం". 'నీదీ నాదీ ఒకే కథ' ఫేమ్ వేణు ఊడుగుల దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రంలో స్టార్ హీరోయిన్ ప్రియమణి ఓ కీలక పాత్రలో కనిపిస్తారు. సురేష్ ప్రొడక్షన్స్ సురేష్ బాబు సమర్పణలో ఎస్ ఎల్ వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. లాక్ డౌన్ కారణంగా షూటింగ్ కి బ్రేక్ తీసుకున్న చిత్ర యూనిట్ ఇటీవలే తిరిగి చిత్రీకరణ ప్రారంభించారు. ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. అయితే ఈ చిత్రంతో ఓ కీలక పాత్ర కోసం హీరోయిన్ నివేత పేతురాజ్ ని తీసుకున్నారు. తెలుగు తమిళ భాషల్లో బిజీగా హీరోయిన్ గా మారిన నివేథా పేతురాజ్ ప్రస్తుతం 'విరాటపర్వం' షూటింగ్ లో పాల్గొంటోంది. ఈ చిత్రంలో లీడ్ యాక్టర్స్ అందరూ ఇంతకముందు నటించని పాత్రల్లో కనిపించనున్నారు. నక్సలైట్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రానా – సాయి పల్లవి ఉద్యమకారుల పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార చిత్రాలు విశేష స్పందన తెచ్చుకున్నాయి. ఈ చిత్రంలో నందితా దాస్ – ఈశ్వరీరావు – జరీనా వహాబ్ – నవీన్ చంద్ర – సాయి చంద్ – బెనర్జీ – రాహుల్ రామకృష్ణ – నాగినీడు తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నాడు. హాలీవుడ్ కు చెందిన డానీ సాంచెజ్ లోపెజ్ – దివాకర్ మణి సినిమాటోగ్రాఫర్స్ గా పనిచేస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.

## పసుపు బికినీలో అగ్గి రాజేస్తున్న బ్యూటీ



టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో కం డైరెక్టర్ అడివి శేష్ సరసన కిస్ అనే చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఆ తరువాత సుందీప్ కిషన్ సరసన జోరులో నటించింది. ఇందులో రాశీ ఖన్నా ఒక నాయికగా కనిపించింది. నారా రోహిత్ అసురలోనూ నాయికగా నటించింది. కానీ ఇవేవీ ప్రియా కెరీర్ కి ఏమంత కలిసి రాలేదు. వరుసగా మూడు తెలుగు సినిమాలు చేశాక..బాలీవుడ్ కి వెళ్ళింది. ప్రస్తుతానికి హిందీ- తమిళ భాషల్లో సినిమాలు చేస్తోంది. డిజిటల్లోనూ ప్రియా రంగ ప్రవేశం చేసింది. 8 హవర్స్ అనే తెలుగు వెబ్ సిరీస్ సహా హిందీలో జామై 2.0 అనే వైవిధ్యమైన కాన్సెప్ట్ ఉన్న వెబ్ సిరీస్ లోనూ నటించింది. స్టార్ డమ్ అందుకోవాలనే కసితో ఉన్నా అది ఇంకా చిక్కలేదు. ఇతర భామల్లానే సోషల్ మీడియాల్లోనూ యాక్టివ్ గా ఉన్న ఈ అమ్మడు ఎప్పటికప్పుడు బికినీ లతో రచ్చ చేస్తోంది. తాజాగా ఈ హాటీ బీచ్ లోని పసుపు బికినీతో చెలరేగిపోయిన ఫోటోలు అంతర్జాలాన్ని షేక్ చేస్తున్నాయి. ప్రియా హద్దులు మీరి చెలరేగిపోయేందుకు ఏమాత్రం వెనకాడని ప్రియా తన ట్యాలెంట్ ని ఎలివేట్ చేసేందుకు సరైన ఆఫర్ మాత్రం రాలేదనే చెప్పాలి. కనీసం ఈసారైనా ఆ ఛాన్స్ దక్కేనా?

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989